# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 15, డిసెంబర్ 2023 | 16 పేజీలు




## బాధ్యతలు స్వీకరించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



ప్రభాతవార్త, సూర్యాపేట: రాష్ట్ర సచివాలయంలోని నాలుగవ అంతస్తులో తన ఛాంబర్‌లో గురువారం నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రిగా నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భాద్యతలను స్వీకరించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య పూజా కార్యక్రమాల అనంతరం తన సీటులో కూర్చుని భాద్యతలు స్వీకరించారు. అంతకు ముందు శాసనసభలో ప్రమాణ సీ ్వకారం చేశారు. ఇంతకు ముందే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించిన సంగతి తెలిసిందే.

## యాసంగి సాగు సాగేనా..?

- అయోమయంలో ఆయకట్టు రైతులు
- ఎడమ కాలువ కింద ముందుకు సాగని వ్యవసాయ పనులు

ప్రభాతవార్త, సూర్యాపేట : వర్షాభావ పరిస్థితుల నేపధ్యంలో సాగర్ ఎడమ కాలువ కింద యాసంగి వరి సాగు ముందుకు సాగడం ప్రశ్నార్ధకంగా మిగిలింది. వానాకాలం సీజన్‌లో వరి సాగు చేసినప్పటికీ సాగర్ ఎడమ కాలువ నీరు పూర్తి స్థాయిలో అందక పోవడంతో రైతులు నష్టపోయారు. కొద్ది రోజులు మాత్రమే నీరు విడుదల చేయడంతో కాలువ చివరి భూములకు అందలేదు. కొందరు రైతులు భూములను బీళ్లుగా ఉంచారు. యాసంగిలో వరి సాగు చేసుకోవచ్చనే ఉద్దేశ్యంతో భూములను బీళ్లుగా ఉంచగా ప్రస్తుత పరిస్థితులు కూడా రైతులకు అనుకూలించడం లేదు. దీంతో చేసేదేమీ లేక క్రాప్ హాలీడే ప్రకటించక తప్పడం లేదు. సాగర్ ప్రాజెక్టులో నీటి సామర్ధ్యం ఆశించిన స్థాయిలో లేకపోవడంతో ఈ యాసంగిలో నీటి విడుదల చేయడం అనుమానంగానే ఉంది. ఈ క్రమంలో రైతులు కూడా వరి సాగు చేసి నష్టపోయే దాని కంటే వ్యవసాయ పనులు నిలిపివేయడమే ఉత్తమమనే నిర్ణయానికి వచ్చారు.

2లో...



## బిక్కేరు వాగును బొక్కేస్తున్నారు







- అక్రమంగా ఇసుక రవాణా
- వాగును తోడేస్తున్న అక్రమార్కులు
- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- రెవెన్యూ, పోలీసు అధికారులు నిఘా పెంచాలని ప్రజల విజ్ఞప్తి

నాగారం 14 ప్రభాతవార్త : నాగారం మండల పరిధిలోని పేరబోయినగూడెం బిక్కేరు వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా సాగుతుంది. ఇసుక రవాణాపై నిషేధం ఉన్న అక్రమ ఇసుక రవాణా చేసేవారు ఇవేమి పట్టనట్టుగా యధేచ్ఛగా ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారు. కొంతమంది ఇసుక వ్యాపారులు ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ తమ జేబులు నింపుకుంటున్నారు. నూతన రోడ్లకు ప్రభుత్వ భవన నిర్మాణాల కోసం, ఇతర అవసరాలకు అనుమతులతో వెళ్లాల్సిన ఇసుక యధేచ్ఛగా పగలు, రాత్రి తేడా లేకుండా అక్రమ రవాణా జరుగుతుంది.

## పరిమితికి మించి ప్రయాణం ప్రమాదం

అడ్డు అదుపులేని అతివేగం అనార్ధం



2లో...

వేములవల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త: ఉమ్మడి వేములవల్లి మాడ్గులవల్లి మండలాల్లో ఆటో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. వరినాట్లు సీజన్ కావడంతో మహిళ కూలీలు ఇతర ప్రాంతాలకు నాట్లు వేసేందుకు ఆటోను అద్దెకు తీసుకుని వేకువజామునే ఇంటి నుంచి బయలు దేరి వెళ్లుతున్నారు. ఈ సమయంలో వాహనచోదకులు రోడ్డు భద్రత, పోలీసుల నిబంధనలను తుంగలో తొక్కి పరిమితికి మించి పదిహేను నుంచి ఇరువైమందికి మించి ఆటోలలో కూలీలను ఎక్కించుకుని అతివేగంతో వెళ్లుతున్నారు.

## తాగుడుకు బానిసైన భర్తను కొట్టి చంపిన భార్య



- సాధారణ మృతిగా అంత్యక్రియలకు ఏర్పాట్లు
- సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చిన పోలీసులు
- హత్యగా గుర్తించి కేసు నమోదు
- చింతపల్లి మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

2లో..

## ముగ్గురు ఎమ్మెల్యేలను అందించిన అడ్డగూడూరు

- చట్టసభలకు పాపయ్య, పురుషోత్తంరెడ్డి,సామేలు
- ముగ్గురు కూడా కాంగ్రెస్ నుండి పోటీ చేసిన వారే
- అంతుపట్టలేని ఆనందంలో అడ్డగూడూరు ప్రజానీకం
- మరింత మండల అభివృద్ధికై ఆకాంక్ష



అడ్డగూడూరు,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత కొత్తగా ఏర్పడిన అడ్డగూడూరు మండలానికి ఒక చరిత్ర ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలో మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. అడ్డగూడూరు మండలం బొడ్డుగూడెం గ్రామ వాస్తవ్యుడైన కొమ్ము పాపయ్య 1978, 1983లో రెండు పర్యాయాలు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నాడున్న రామన్నపేట నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరుపున రెండు సార్లు కొమ్ము పాపయ్య ఎన్నికై, నెల రోజుల పాటు మంత్రిగా కూడా పనిచేశారు.

2వ పేజీలో...

# యాసంగి సాగు సాగేనా?

మొదటి పేజీ తరువాయి

వర్షాకాలం సీజన్ ముగిసింది. మున్ముందు వర్షాలు కురుస్తాయనే నమ్మకం కూడా లేదు. కురిసినప్పటికీ సాగర్ డ్యామ్‌లో ఆశించిన స్థాయిలో నీటి సామర్థ్యం ఉంటేనే నీరు విడుదల చేస్తారు. లేని పక్షంలో రైతులు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాల్సిందే. యాసంగి సాగు చేసి ప్రత్యామ్నాయాలు వెతుక్కునే దాని కంటే చేయకపోవడమే మంచిదంటున్నారు. ఈ సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితులతో రైతులకు కలిసి రావడం లేదు. వ్యవసాయ బావులు, బోర్ల కింద యాసంగి వరి నాట్లు ముమ్మరం చేసినప్పటికీ సాగర్ ఎడమ కాలువ కింద మాత్రం వ్యవసాయ పనులు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. రాష్ట్ర స్థాయి సమగ్ర నీటి ప్రణాళికా నిర్వహణ(స్కీవమ్)కమిటీ కూడా క్రాప్ హాలిడే ప్రకటించుకోవడం మంచిదని ప్రతిపాదించింది. నీటి లభ్యతను బట్టి సదరు కమిటీ ప్రతిపాదించినట్లు సమాచారం. ఎగువ నుండి ఆశించిన వరద రాకపోవడంతో సాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వలు తగ్గిపోయాయి. రెండవ పంటకు నీరు సరిపోయే పరిస్థితి లేకపోవడంతో యాసంగిలో క్రాప్ హాలిడే ప్రకటించక తప్పదని సి క్వమ్ కమిటీ పేర్కొంటుంది. సాగర్ డ్యామ్‌లో గరిష్ట నిల్వ సామర్థ్యం 312 టిఎంసిలు కాగా ప్రస్తుతం 158 టిఎంసిలు ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. దీంతో ఎడమ కాలువ కింద ఆయకట్టుకు నీరివ్వడం కష్టమేనంటున్నారు. ఎడమ కాలువ కింద ఆరున్నర లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. సాగర్ డ్యామ్‌లో నీటి సామర్థ్యం తక్కువగా ఉండడంతో నిర్దేశించిన ఎకరాలకు నీరు ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఈ క్రమంలోనే క్రాప్ హాలిడే ప్రకటించే అవకాశం లేకపోలేదు. జూరాల ప్రాజెక్టు నుండి శ్రీశైలంకు వరద వచ్చి అక్కడి నుండి వరద నాగార్జునసాగర్ డ్యామ్‌కు రావాల్సి ఉంది. పరిస్థితులు ప్రస్తుతం అనుకూలంగా లేకపోవడంతో రైతులు కూడా యాసంగి సాగుకు సంకోచిస్తున్నారు. పెట్టుబడులు పెట్టి నష్టపోయే దాని కంటే ఊరుకోవడం మంచిదంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు జలాశయాల్లో నీటి సామర్థ్యం తక్కువగా ఉండడంతో రైతులకు తిప్పలు తప్పడం లేదు. వివిధ పార్టీల నాయకులు సాగర్ నీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ డ్యామ్‌లో నీరు లేకపోవడంతో అధికారులు వెనకడుగు వేస్తున్నారు. స్కివమ్ కమిటీ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించగానే ప్రాజెక్టుల వారీగా నీటి విడుదల తేదీలను ఖరారు చేసేందుకు నీటి పారుదల శాఖ కృషి చేస్తుంది. ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీటి విడుదల చేయనుంది. ఎంత మేరకు రైతులకు ప్రయోజనం కలుగుతుందో వేచి చూడాల్సిందే. ఈ ఏడాది వ్యవసాయంపై కొండంత ఆశ పెట్టుకున్న రైతాంగానికి నిరాశే ఎదురైంది. ఈ ఏడాది జూలై మాసంలో భారీగా వర్షాలు కురిసినప్పటికీ ఆ తరువాత వర్షాల జాడ లేకపోవడంతో ప్రాజెక్టులకు ఆశించిన స్థాయిలో నీరు చేరలేదు. యాసంగి నాటికైనా పరిస్థితులు అనుకూలిస్తాయని ఆశించగా అందుకు భిన్నంగా ఉండడంతో రైతాంగానికి పాలుపోవడం లేదు. విత్తనాలు, ఎరువులు, యాసంగి సాగుకు సిద్ధం చేసుకున్నప్పటికీ సాగు నీటి సౌకర్యం లేక సాగర్ ఎడమ కాలువ కింద రైతులు ఆవేదన చెందుతున్నారు. ఏది ఏమైనప్పటికీ యాసంగి వరి సాగు ముందుకు సాగుతుందా అనేది ప్రశ్నార్థకంగానే మిగిలింది. రైతులు కూడా ఈ నెలాఖరు వరకు చూసి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారించనున్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా



మొదటి పేజీ తరువాయి

బిక్కేరు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇటీవలే వార్తా పత్రికలలో వచ్చిన కథనాలకు స్పందించిన పోలీసులు ఇసుక అక్రమ రవాణాను అడ్డుకట్ట వేసేందుకు బిక్కేరు వాగులోకి ట్రాక్టర్లు వెళ్లకుండా ఇటీవల దారి మధ్యలో గొయ్యి తీశారు. అయినా ఇసుక అక్రమార్కులు ప్రత్యామ్నాయ దారుల ద్వారా బిక్కేరు వాగులోకి ప్రవేశించి ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు, రెవెన్యూ అధికారులు నిఘా పెంచి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. రాత్రి 10 గంటలకు మొదలుకొని తెల్లవారుజామున 5 గంటలకు పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ఒక్కొక్క ట్రాక్టర్ ఇసుకను నాగారం, తిరుమలగిరి, తుంగతుర్తి వంటి ప్రాంతాలకు తరలించి రూ.3000 నుంచి రూ.5000 వరకు విక్రయిస్తున్నారు. బిక్కేరు వాగు నుంచి ఇసుక అక్రమంగా తవ్వడంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, బోర్లలో నీరు లేక ఎండి పోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను ఆపాలని, భూగర్భ జలాలు అడుగంటకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు : సైదులుగౌడ్, ఎస్ఐ**

**నాగారం :** అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవు. అలాగే బిక్కేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలించకుండా దారి మధ్యలో గొయ్యి తీశాము. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేస్తాము.

# ముగ్గురు ఎమ్మెల్యేలను అందించిన అడ్డగూడూరు

మొదటి పేజీ తరువాయి

అదేవిధంగా ఆనాడు తెలంగాణ కాంగ్రెస్ అగ్రనేతల్లో ఒకరు ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి. ఈయన సొంతూరు అడ్డగూడూరు మండల కేంద్రం. రామన్నపేట నియోజకవర్గం నుండి రెండుసార్లు ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి ఎమ్మెల్యేగా 1999,2004 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తెలంగాణ ప్రాంతీయ బోర్డు చైర్మన్‌గా కూడా పురుషోత్తం రెడ్డి సేవలందించారు. 2009 అసెంబ్లీ స్థానాల పునర్విభజన తరువాత రామన్నపేట నియోజకవర్గం రద్దు కావడంతో కొత్తగా ఏర్పడిన అడ్డగూడూరు మండలం తుంగతుర్తి నియోజకవర్గంలో కొనసాగుతుంది. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మారం గ్రామానికి చెందిన మందుల సామేలు కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. మండలానికి చెందిన మూడో ఎమ్మెల్యేగా మందుల సామేలు నిలిచారు. గత ప్రభుత్వంలో గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేసిన మందుల సామేలు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి భారీ మెజార్టీని సాధించారు. అయితే ఇప్పటి వరకు ఎన్నికైన ఎమ్మెల్యేలు ముగ్గురు కూడా కాంగ్రెస్ నుండి పోటీ చేసి గెలిచిన వారు కావడం విశేషం. గతంలో అసెంబ్లీకి ఎన్నికైన కొమ్ము పాపయ్య, ఉప్పునూతల పురుషోత్తంరెడ్డిలు ఇద్దరూ కూడా నియోజకవర్గ అభివృద్ధితో పాటు మండల అభివృద్ధికి కృషి చేసి ఇక్కడి ప్రజల్లో నిలిచిపోయారు. నూతనంగా ఎన్నికైన మందుల సామేలు కూడా మండలాభివృద్ధికి తోడ్పాడుతారని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. తమ మండలానికి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలుగా ఎన్నిక కావడం పట్ల అడ్డగూడూరు మండల ప్రజలు గర్వభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## తాగుడుకు బానిసైన భర్తను కొట్టి చంపిన భార్య





**చింతపల్లి ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గాసిరాం తండాకు చెందిన రామావత్ రవీందర్(48) తాగుడుకు బానిసై నిత్యం భార్య రామావత్ మంగిని వేధిస్తూ, ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్న కొడుకు రామావత్ శశితో గొడవ పడేవాడు. అదే క్రమంలో బుధవారం రాత్రి కూడా రోజులాగే తాగొచ్చి భార్య, కొడుకుతో గొడవ పడగా భరించలేని తల్లి, కొడుకు క్షణికావేశంలో తండ్రిని విచక్షణా రహితంగా కొట్టడంతో మృతి చెందాడు. తల్లీ, కొడకు విషయాన్ని బయటకు పోకుండా గురువారం ఉదయం సాధారణంగా మరణించాడని నమ్మించి అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తుండగా అనుమానం వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నాంపల్లి సిఐ నవీన్ కుమార్, చింతపల్లి పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి శరీరంపై గాయాలను గుర్తించి హత్యగా నిర్ధారించడంతో ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మృతుని కుమార్తె కొర్ర నిఖిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమ్మితం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు..

# పరిమితికి మించి ప్రయాణం ప్రమాదం



మొదటి పేజీ తరువాయి

పరిమితికి మించి ప్రయాణికులు తరలించడం నిషేదం అయినప్పటికి, రోడ్డు భద్రత నిబంధనలకు విరుద్ధంగా కొందరు వాహన శోధకులు ఇష్టానుసారంగా ప్రయాణికులను ఆటో వాహనాల్లో తరలిస్తూ తక్కువ సమయంలో గమ్యానికి చేరాలన్నా ఆతృతతో అతివేగంగా డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాల భారినపడుతూన్నరు. పర్యవేక్షించాల్సిన పోలీసులు, రవాణాశాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండటంతో పెను ప్రమాదాలు చోటు చేసుకుని భారీగా నష్టం జరుగుతుంది. ప్రమాదం జరిగిన సమయాల్లోనే అధికారులు హడావుడి చేసి ఆ తరువాత వదిలి వేయడంతో పరిస్థితి యధావిధిగా కొనసాగుతుంది. త్వరగా తమ గమ్యస్థానానికి చేరుకునేందుకు ప్రజలు ఆటోలను ఆశ్రయిస్తుండగా ఆటోడ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులతో అతివేగంగా వెళ్లుతున్న అధికారులు, పోలీసులు పట్టించుకోకపోవడంతోనే ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటూ డ్రైవర్ కూర్చోవాల్సిన ఒకరికి అనువైన సీటులో ముగ్గురు కూర్చోని ప్రయాణిస్తున్నారు. ఇలాంటి సమయాల్లో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ ప్రమాదాల్లో విలువైన ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆటో డ్రైవర్లకు ఓనర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి పరిమితికి మించి ప్రయాణికులతో అతివేగంతో వెళ్లుతున్న ఆటోల ఆటలను అరికట్టి ప్రమాదాలను నివారించేందుకు కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

## శాసన సభ స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసిన గుత్తా సుఖేందర్‌రెడ్డి



**నల్లగొండఅర్బన్, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** తెలంగాణ శాసన సభ స్పీకర్‌గా ఎకగ్రీవంగా ఎన్నికై, గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించిన గడ్డం ప్రసాద్ కుమార్ అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో కలిసిన రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎద్దుల బండిని ఢీకొట్టిన బొలెరో

భార్య భర్తలకు గాయాలు

**నాగారం 14 ప్రభాతవార్త :**బొలెరో వాహనం ఎద్దుల బండిని ఢీకొట్టడంతో భార్య భర్తలకు తీవ్ర గాయాలైన సంఘటన ఫణిగిరి స్టేజీ సమీపంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన భార్య భర్తలు షేక్ మహబూబ్ అలీ, షేక్ మీరాబిలు వ్యవసాయ పనులు ముగించుకోని ఎడ్లబండిపై ఇంటికి వెళ్తున్నారు. అదే సమయంలో తిరుమలగిరి వైపు నుంచి సూర్యాపేట వైపు వెళ్తున్న బొలేరో ట్రాలీ వాహనం ఫణిగిరి గ్రామ శివారులో వేగంగా వచ్చి వెనక నుంచి ఎడ్ల బండిని ఢీకొట్టింది. దీంతో ఎడ్ల బండిపై కూర్చున్న భార్య భర్తలు ఎగిరి కింద పడడంతో వారి తలలకు రోడ్డు బలంగా తగిలి ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. అలాగే బొలెరో వాహనం డోర్ రేకు గీసుకపోవడంతో ఒక ఎద్దుకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని బాధితులను చికిత్స నిమిత్తం సూర్యాపేటకు తరలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులుగౌడ్ తెలిపారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

నల్లగొండఅర్బన్, డిసెంబర్ 14,(ప్రభాతవార్త): నల్లగొండ నుండి ముషంపల్లి మీదుగా ధర్మాపురం వరకు రోడ్డు విస్తరణ పనుల కోసం రూ. 100కోట్లను మంజూరు చేసిన రాష్ట్ర రహదారులు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫ్లెక్సీ జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఖయ్యుమ్ బాబా ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ మాట్లాడుతూ గత పదేళ్లుగా ముషంపల్లి రోడ్డును ఎవరు పట్టించుకోకపోవడంతో అధ్వానంగా తయారై నడవడానికి కూడా వీలు లేకుండా మారిందని అన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హయాంలోనే ఆది బీటిరోడ్డుగా మారిందని,కానీ ఆ తర్వాత దానిని ఎవరు పట్టించుకోలేదని అన్నారు. సాయి నగర్‌ప్రాంతంలో రోడ్డు మొత్తం గుంతలుగా మారినప్పటికీ అప్పటి ఎమ్మెల్యే అక్కడ కనీసం మట్టి కూడా పోయించే ప్రయత్నం చేయలేదని అన్నారు. ఎన్నో ప్రమాదాలు జరిగి ఎంతో మంది గాయాల పాలయ్యారని దీంతో రోడ్డు అభివృద్ధి కోసం ఎంతో మంది ఎన్నోసార్లు ఆందోళనలు చేసినప్పటి నాటి పాలకుల్లో చలనం లేకుండా పోయిందన్నారు. మళ్ళీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రి కావడంతో నిధులు మంజూరు చేశారని, తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించగానే మొదటి సంతకం దీనిపైనే



చేయడం ప్రజలందరూ గర్వపడాల్సిన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్ములమోహన్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఎండి ఖలీల్, కౌన్సిలర్లు ప్రదీప్‌నాయక్, కరుణాకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు మాతంగి సైదులు, ఆమెన్, అశోక్,కలకొండ విజయ్, తాహిర్,ఎండి పాషా, అబ్బుల్, లక్ష్మారెడ్డి, కత్తుల రమేష్, బోధనం, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రేన్ డ్రైవర్ మృతి

పెద్దవూర, డిసెంబర్ 14 ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి మాచర్ల డిపోకు చెందిన సూపర్ లగ్జరీ డ్రైవర్ 37మంది ప్రయాణికులను తీసుకుని హైద్రాబాద్ వెళ్లుతుండగా రాత్రి 12గంటల సమయంలో పెద్దవూర మండల పరిధిలో తుంగతుర్తి గ్రామం స్టేజీ వద్దకు రాగా అక్కడ ఒక టిప్పర్ లారీ బ్రేక్ డౌన్ అవడం వల్ల సదరు లారీ డ్రైవర్ టిప్పర్‌ను నిర్లక్ష్యంగా రోడ్డు దించకుండా పార్క్ చేయడంతో, మాచర్ల నుండి వస్తున్న బస్ టిప్పర్ లారీను వెనుక నుండి ఢీకొట్టింది. అట్టి ప్రమాదంలో బస్ డ్రైవర్‌తో పాటు మరో ముగ్గురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయినాయి. ఢీకొట్టుకున్న వాహనాలను రెండు క్రేన్ల సహాయంతో ప్రక్కకు తీస్తుండగా, ఒక క్రేన్ డ్రైవర్ టిప్పర్ లారీకు తాళ్లు కడుతుండగా, ఇంకో క్రేన్ ప్రమాదవశాత్తు ముందుకు జరగడంతో డ్రైవర్ విజయ్‌కుమార్ చౌరస్య ఆర్‌బైఓ బీహార్(40) అతను టిప్పర్ లారీ క్రేన్ల మధ్య ఇరుక్కుని చనిపోవడం జరిగింది. ఇట్టి విషయంలో మృతుడి సద్దకుడు అజయ్ చౌరస్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని ఎస్ఐ రమేష్ తెలిపారు. మృతుడికి భార్య, ఒక అబ్బాయి, ఒక అమ్మాయి సంతానం కలరు. మృతుడు సుంకిశాల ప్రాజెక్టులో క్రేయిన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. అతని కుటుంబ సభ్యులు బీహార్‌లో ఉంటారని తెలిపారు.

## విఆర్‌పి జిల్లా ఇన్చార్జ్‌గా నూనె సురేష్

దేవరకొండ,14డిసెంబర్,(ప్రభాతవార్త):



దేవరకొండ మండల తూర్పుపల్లి గ్రామానికి చెందిన నూనె సురేష్‌ను విద్యార్థుల రాజకీయ పార్టీ (విఆర్‌పి) నల్లగొండ జిల్లా ఇన్చార్జ్‌గా విఆర్‌పి రాష్ట్ర అధ్యక్షులు యెచ్చు సునిల్ నియమించారు. ఈ సందర్భంగా నూతన ఇన్చార్జ్ సురేష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తానని అన్నారు.నల్లగొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు ఇవ్వాలని అన్నారు.నిరుద్యోగులకు ఉపాధిఅవకాశాలు కల్పించాలని కోరారు.ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉచిత విద్య వైద్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రజా ఉద్యమాల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా బలమైన ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన చెప్పారు.జిల్లా ఇన్చార్జ్‌గా తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు యెచ్చు సునీల్,రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు స్మార్ట్ టీవీల పంపిణీ

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త



జుప్రభుత్వ పాఠశాలలను మరింతల బలోపేతం చేయడం కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమని డిఇఓ నారాయణరెడ్డి, నారాయణ పురం ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డిలు అన్నారు. తెలంగాణ అమెరికా తెలుగు అసోసియేషన్ వారు నారాయణపురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు సమకూర్చిన స్మార్ట్ టీవీలను బందారి మయూరి రెడ్డి వారి సమక్షంలో గురువారం ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలల్లో ఈ టీవీల ప్రాధాన్యత ఉంటుందన్నారు. గతంలో వలిగొండ మండలంలో టీవీలను అందజేశామని, అక్కడ వచ్చిన స్పందనతోనే నారాయణపురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు సమకూర్చామన్నారు. వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ మయూరిరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, వలిగొండ ఎంపిపి నూతి రమేష్ రాజు, ఎంఇఓ శ్రీధర్, టీటీఏ అధ్యక్షులు వంశీరెడ్డి, మళ్ళిపెద్ది నవీన్, సర్పంచు సికిలమెట్ల శ్రీహరి, ఎంపిటిసి గాలయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## ఉన్నత పాఠశాలకు నైట్ వాచ్‌మెన్‌ను నియమిస్తాం

పాలకవీడు, డిసెంబర్ 14 ప్రభాతవార్త



పాలకవీడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నైట్ వాచ్‌మెన్‌ను నియమిస్తానని జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ అన్నారు. మండలంలోని పలు కార్యాలయాలను, పాఠశాలలను, అంగన్‌వాడీ కే ంద్రాలను, రేషన్ దుకాణాలను, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో మౌళిక వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది హాజరు శాతాన్ని పరిశీలించారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల బరువులను స్వయంగా చూశారు. పౌష్టికాహారం సరిగ్గా అందుతున్నాయా అని ఆరా తీశారు. గ్రామ స్థాయిలో అధికారుల పనితీరును మండల తహసీల్దార్ శ్రీదేవిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ వృత్తిలో నిర్లక్ష్యం ప్రదరి స్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోపాల్, ఎంపిడివో వెంకటాచారి, ఏపీవో రాజు, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు ఉన్నారు.

## ఏబివిపి జాతీయ కార్యవర్గంలో దేవరకొండకు చోటు

.....ఢిల్లీలో ఏబివిపి 69వ ఆవిర్భావ జాతీయ మహాసభలు

...జాతీయ కార్యవర్గ సభ్యులుగా రామకృష్ణ

దేవరకొండ,14డిసెంబర్,(ప్రభాతవార్త):



ఈ నెల 7నుండి 10వ తేదీవరకు ఢిల్లీలో జరుగుతున్న జాతీయ మహాసభలలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఎబివిపి నాయకులతో కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా జాతీయ కమిటిలోకి దేవరకొండ మండలం తాటికోల్ గ్రామానికి చెందిన ఉడుతల రామకృష్ణ జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఆయన గతంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ బాధ్యతల్లో పని చేశారు. ప్రస్తుతం జాతీయ కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు నిర్వహించబోతున్న సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తన ఎంపికపట్ల హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో జాతీయ కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు అప్పగించిన జాతీయ శాఖకు, పెద్దలకు , విద్యార్థిపరిషత్ కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోవు రోజుల్లో అనేక రకాల విద్యారంగ, సామాజిక సమస్యలపట్ల నిరంతరం స్పందిస్తూ విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంపొందిస్తూ వివిధ కార్యక్రమాలతో ఏబివిపి పనిని బలోపేతం చేస్తానని తెలియజేశారు.

## కొనసాగుతున్న అన్నదానాలు

చౌటుప్పల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మాలాధారణ చేసిన భక్తులకు ఏర్పాటు చేసిన నిత్య అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. గురువారం కోగంటి సూర్యచంద్-సుష్మా దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కాంసెట్టి భాస్కర్‌గుప్తా, మాజీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తాడూరి పరమేష్, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, డా॥సుమన్ కల్యాణ్, పెద్దగోని రమేష్‌గౌడ్, అంతటి రాము, గుత్తికొండ సుదీర్, టి.నాగరాజు, రాజేష్, మాదని సంపత్, జిట్ట కృష్ణ తదితరులున్నారు.

## మొక్కు తీర్చుకున్న బాబా

నల్లగొండఅర్బన్, డిసెంబర్ 14,(ప్రభాతవార్త):



నల్లగొండ పట్టణంలోని పెద్దబండ 20వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాబా ఇటీవల నిర్వహించిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో నల్లగొండ ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గెలిస్తే జాన్ పహాడ్ దర్గాకు పాదయాత్రగా వస్తానని మొక్కుకున్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధిక మెజార్టీతో గెలవడంతో పాటు రాష్ట్ర రోడ్డు భవనాలు సినీమాటోగ్రఫీ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో గురువారం పెద్దబండ నుండి జాన్‌పహాడ్ వరకు పాదయాత్ర చేసి మొక్కు తీర్చుకున్నారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాను వేడుకున్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లి సుభాష్ యాదవ్, బొజ్జ నాగరాజు, శ్రీరాములు, రావుల శేకర్, కర్నాటి లింగస్వామి, బత్తుల శ్రీకాంత్ యాదవ్, పాక పరమేష్, తదితరులు మద్దతు తెలిపారు.

# చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

ఫోటో: అవగాహన కల్పిస్తున్న దృశ్యం(కెడిడి 04)

*అనంతగిరి, డిసెంబర్ 14 ప్రభాతవార్త*

నిత్యం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి అన్నారు. మండలంలోని చనుపల్లి గ్రామంలో గురువారం చిరుధాన్యాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. 1960లో హరిత విప్లవం తరువాత భారతదేశంలో చిరుధాన్యాల సాగు, వినియోగం క్షీణించిందన్నారు. ప్రతి ఒక్కరు తమకున్న తమకున్న వ్యవసాయ భూములు కొద్ది పాటి భూములలో చిరుధాన్యాల సాగు చేపట్టాలన్నారు. రాగులు, కొర్రలు, అండు కొర్రలు, సామలు, అరికలు, జొన్నలు తదితర పంటల సాగులో యాజమాన్య పద్దతులు, రసాయన రైతాంగం చేయాలని వివరించారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరు తీసుకునే రసాయనిక భోజనంతో పలు రకాల జబ్బులు సోకుతున్నాయన్నారు. చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యం గా ఉండవచ్చున్నారు. భవిష్యత్ తరాల వారు ఆరోగ్యంగా ఉండాలంటే ఇప్పటి నుండే చిరుధాన్యాలు సాగు చేయాలని, ఆహారంగా తీసుకోవాలన్నారు. 2023 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి ప్రపంచ




చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఏలేటి వెంకటేశ్వరరెడ్డి, నాగయ్య, నల్ల భీమారెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, నర్సి రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శివారెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం

*నడిగూడెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త*

మండలంలోని చాకిరాల గ్రామంలో గురువారం బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అభయాంజనేయస్వామి ధ్వజ స్తంభం, నాభిశిల, ముత్యాల పంమేశ్వర అమ్మవారి స్థిర మంత్ర విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు. విఘ్నేశ్వర పూజ, పుణ్యహవచనం, దేవతా మంత్ర హోమాలు, గర్తనా ్యసం,



బీజన్యాసం, మంత్ర ప్రతిష్టాపన, విగ్రహ ప్రతిష్టాపన, దిష్టి కుంభం, పూరాణ్ణహుతి, ఆశీర్వచన కార్యక్రమాలు ఘనంగా చేపట్టారు. వేద పండితులు శంభుని వెంకటప్రసాదశర్మ, సూరావజ్జుల రామకృష్ణశర్మ, అన్నావజ్జుల ప్రసాద శర్మలు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు అధిక సంఖ్యలో అన్నదానంలో పాల్గొన్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ వీరస్వామి, మాజీ సర్పంచ్ మొగలగాని వెంకటేశ్వర్లు, అనిల్, అశోక్, రవి, రాంపల్లి వెంకటేశ్వర్లు, భాస్కర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి కుప్పలు పెట్టి వదిలేశారు

*మునగాల, డిసెంబర్ 14 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో మట్టి కుప్పలను పెట్టి వదిలేసిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన మునగాలలో గ్రామపంచాయితీ పాలకవర్గం మురుగు కాలువ పూడికతీతలో భాగంగా తీసిన కాలువలను రోడ్లపై కుప్పలుగా ఏర్పాటు చేయడం మినహా వాటిని తొలగించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దుర్వాసనతో పాటు నిత్యం రహదారిపై బురదమయంగా మారింది. ఇదిలా ఉంటే పరిసరాల పరిశు భ్రతలో భాగంగా మురుగు కాలువల పూడిక తీయాలని ప్రభుత్వం నుండి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ గ్రామపంచాయితీ పాలకవర్గం, కింది స్థాయి సిబ్బంది నిర్వహణ లోపం ప్రజలకు శాపంగా మారింది. దుర్వాసన, దోమల బెడదతో గ్రామస్తులు అనారోగ్యాల బారిన



పడుతున్నారు. ఈ విషయమై గ్రామ సర్పంచ్‌కు విన్నవించినా స్పందన లేకపోవడంతో గ్రామస్తులు మిన్నకుండిపోతున్నారు.

## తపాలా ఉద్యోగుల సమ్మె

*నడిగూడెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త*



కమలేష్ చంద్ర కమిటీ చేసిన 11 సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తపాలా ఉద్యోగులు నడిగూడెం పోస్టాఫీస్ ముందు గురువారం సమ్మె చేపట్టారు. 8 గంటల పనితో పాటు పెన్షన్ ప్రయోజనాలను అమలు చేయాలని కోరారు. పెయిడ్ లీవ్‌కు 180 రోజుల వరకు దాచుకుని నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించాలని కోరారు. కమీషన్ పద్దతి రద్దు చేసి జీడీఎస్‌లు చేసే ప్రతి పనిని వర్ క్లోడ్‌కు తీసుకోవాలన్నారు. అనంతరం వినతిపత్రాన్ని సబ్ పోస్టుమాస్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ నజీరుద్దీన్, వీరబాబు, దుర్గాప్రసాద్, అహ్మద్ షరీఫ్, ఉప్పలయ్య, పుల్లయ్య చౌదరి, శరత్, రామనర్సయ్య తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉత్తమ్ దంపతులను కలిసిన నాయకులు

*నడిగూడెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త*

రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డిని హైద్రాబాద్‌లో వారి నివాసంలో మండల కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. జడ్పీటీసి, జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ స్థాయా సంఘం చైర్‌పర్సన్ బాణాల కవిత నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన ఉదయశ్రీ, నాయకులు గుండు విజయ రామారావు, శ్యామ్ తదితరులు వారిని కలిసి అభినందించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు.






## ఉపాధ్యాయుల సర్వే

*నడిగూడెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెంలో ఉపాధ్యాయులు గురువారం ఓఎస్‌సి సర్వే నిర్వహించారు. బడి బయట పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే చర్యలు తీసుకున్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మైనం శోభన్‌బాబు, సిఆర్‌పి గురుస్వామి, ఉపాధ్యాయులు ఉపేందర్‌రెడ్డి ఈ సర్వేలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ బడి బయట పిల్లలను గుర్తించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు. మండలంలో బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించేందుకు సర్వే కొనసాగుతుంది.

## విద్యుత్ మోటార్ల చోరీ

*నడిగూడెం, డిసెంబర్ 14 ప్రభాతవార్త*

మండల పరిధిలోని చాకిరాల గ్రామ శివారులో సాగర్ ఎడమ కాలువపై రైతులు వ్యవసాయం నిమిత్తం ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటార్లను గుర్తు తెలియని వ్యక్తులు గురువారం చోరీకి పాల్పడినట్లు రైతులు పేర్కొన్నారు. 8 మోటార్లు చోరీకి గురైనట్లు రైతులు శ్రీను, రమేష్, లింగరాజు తదితరులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేశారు. వేలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసుకున్న విద్యుత్ మోటార్లు చోరీకి గురవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన కోదాడ విద్యార్థులు

*కోదాడ రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త*



పాఠశాల క్రీడా సంస్థ ఆధ్వర్యంలో గురువారం చిట్యాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ పోటీలను నిర్వహించారు. కోదాడ తేజ విద్యాలయకు చెందిన 9వ తరగతి విద్యార్థులు గౌతం కృష్ణారెడ్డి, మాడుగుల వివేక్‌లు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు హైద్రాబాద్‌లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తారు. విద్యార్థులకు ఎస్‌జిఎఫ్ జిల్లా చెస్ ప్రతినిధులు వాసుదేవరావు, కరుణాకర్‌రెడ్డిలు సర్టిఫికెట్‌లు అందజేశారు. విద్యార్థులను తేజ విద్యాలయ ప్రిన్సిపాల్ ఉస్తేల రమాదేవి అభినందించారు.

## రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

**మునగాల, డిసెంబర్ 14 ప్రభాతవార్త** రైతులు యాసంగి సాగులో తగు జాగ్రత్తలు పాటిస్తూ యాజమాన్య పద్దతులు పాటించాలని మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ పేర్కొన్నారు. ప్రస్తుతం చలి తీవ్రత పెరగడంతో వరి నారుకు తెగుళ్ల సోకే అవకాశం ఉందని, రైతులు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యవంతమైన పంటను పొందవచ్చని సూచించారు. రైతులు లైసెన్స్ కలిగిన దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేసి రశీదును తీసుకుని భద్రపర్చుకోవాలన్నారు. వ్యవసాయ సాగులో వచ్చే తెగుళ్ల, తీసుకోవాల్సిన నివారణ చర్యలను ఆయన వివరించారు.

# కోరుకొండ సైనిక పాఠశాలలో ప్రవేశానికై ప్రకటన

### జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*

2024-25 విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లా కోరుకొండ సైనిక పాఠశాలలో 6 వ తరగతి,9వ తరగతులలో ప్రవేశానికై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటనను వెలువరించిందని జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ నేడొక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం ఆరవతరగతిలో బాల బాలికల ప్రవేశం కొరకు 10 నుండి 12 సంవత్సరాల వయసు 31.03. 2024వరకు ఉండి 5వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 9వ తరగతిలో బాలబాలికల ప్రవేశంకొరకు 13 నుండి 15 సంవత్సరాల వయసు 31.03. 2024 వరకు ఉండి 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. జనరల్,ఎక్స్ సర్వీస్ మెన్, రక్షణ దళాల్లో పని చేయువారు, ఓబిసి విద్యార్థుల ప్రవేశ పరీక్ష ఫీజు 650 రూపాయలుగా,ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు 500 రూపాయలుగా నిర్ణయించారని తెలిపారు. హెచ్‌టిటిపి://ఎక్జామ్స్.యన్‌టిఎ.ఎసి.ఇన్/ఎఐఎస్ఎస్ఈఈ/అనే వెబ్ సైటు ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు సమర్పించాలని, ఆన్లైన్ దరఖాస్తు చివరి తేదీ 16.12.2023 సాయంత్రం 5.00 గంటల వరకు ఉంటుందని, ప్రవేశ పరీక్ష ఆన్లైన్ ఫీజు చెల్లించుటకు చివరి తేదీ 16.12. 2023 రాత్రి 11.50 గంటల వరకు కలదని, ప్రవేశపరీక్ష 21.01.2024, ఆదివారం రోజున ఓఎంఆర్ పద్ధతి ద్వారా నిర్వహించబడుతుందని, మరిన్ని వివరాలకై డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. ఎన్ఎటిఎ.ఎసి.ఇన్ లేదా హెచ్‌టిటిపి:// ఎక్జామ్స్. యన్‌టిఎ.ఎసి. ఇన్/ఎఐఎస్ఎస్ఈఈ/ అనే వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు.

# పెరిగిన చలి తీవ్రత

*చండూరు,14డిసెంబర్,ప్రభాతవార్త:*




రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాలలో చలి తీవ్రత పెరిగింది.సాయంత్రం 6గంటలు కూడా కాకుండానే చలి పెరుగుతోంది.ఉదయం పూట చాలా చోట్ల పొగ మంచు కమ్ముకుంటోంది.అంతేకాకుండా రాత్రివేళల్లో చలివాతావరణం అధికంగా ఉంటోంది.మద్యాహ్నం పొడి వాతావరణం ఉన్నప్పటికీ సాయంత్రం కాగానే చలి పెరుగుతోంది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ,ఇతర పనులకు వెళ్లేవారు స్వెటర్లు,మంకీ క్యాపులు వాడుతూ ఉన్నారు.జనవరి మాసం రాకముందే మంచు కురుస్తూ చలి వణికిస్తోంది. ఐయితే మద్యాహ్నం సమయంలో ఎండ మండిపోతున్నా రాత్రిపూట మాత్రం చలి గజగజా వణికిస్తోంది. క్రమంగా చలి తీవ్రత పెరుగుతోంది.వివిద పనులపై బయటకి వెళ్లినా చలికారణంగా తొందరగా ఇండ్లకు చేరుతున్నారు.

# ఆగి ఉన్న లార్లీల్లో డీజిల్ చోరి

### మూడు లారీల్లో సుమారు 1200 లీటర్ల డీజిల్ చోరి

### రహదారి పక్కన ఆగి ఉన్న వాహనాలే లక్ష్యం

*చిట్యాల రూరల్, డిసెంబర్ 14,ప్రభాతవార్త:*

హైద్రాబాద్ విజయవాడ జాతీయ రహదారి పక్కన ఆగి ఉన్న మూడు లారీల నుంచి డిజిల్ చోరీ జరిగిన ఘటన మండలంలోని వట్టిమర్తి గ్రామశివారులో చోటుచేసుకుంది. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన గురువారం రాత్రి ఓ పంక్చర్ దుకాణం వద్ద పార్కింగ్ చేసి ఉన్న మూడు లారీల్లోని సుమారు 1200 లీటర్ల డిజిల్‌ను దొంగలించారు. దీంతో ఆయా వాహనాల డ్రైవర్లు ఉదయం లేచి చైసే సరికి ట్యాంకుల్లో డిజిల్ లేకపోవడం గమనించి లబోదిబోమంటున్నారు. రాత్రివేళ డ్రైవర్లు లారీలను పక్కన ఆపుకొని నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఈ చోరికిపాల్పడినట్లు పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు సీసీ కెమెరాల వ్యక్తులు ఈ చోరీకి పాల్పడినట్లు పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు సిసి కెమెరాల ఆధారంగా చోరికి పాల్పడిన వ్యక్తులపై దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్సై రవి తెలిపారు.



### మచ్చుకు కొన్ని సంఘటనలు

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన పెట్రోల్ బంకులో నిలిపి ఉన్న మూడు లారీల్లోనూ 400 లీటర్ల డిజిల్ చోరీ అయింది. వట్టిమర్తి గ్రామ శివారులోని సాయిబాబా గుడి సమీపంలో ఆగివున్న లారీల నుండి 650 లీటర్ల డిజిల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు.

# నకిరేకల్ ఎమ్మెల్యే కాంప్యు కార్యాలయ ఫర్నీచర్ మాయం

### డిఈ సురేందర్‌కుమార్


*నకిరేకల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త*



నల్గొండ జిల్లా నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 15 లక్షలకు పైగా ఫర్నిచర్ మాయమైందని నల్గొండ జిల్లా ఆర్ అండ్ బి (డి.ఈ) సురేంద్ర కుమార్ తెలిపారు. ఆయన సిబ్బందితో కలిసి నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించారు. నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కు 17లక్షలు కేటాయించి ఫర్నిచర్ కొనుగోలు చేశామని నేడు కేవలం రెండు టేబుల్స్, ఒక కాళీ బెడ్ కాట్ మాత్రమే మిగిలి ఉన్నాయని ఆయన తెలిపారు. మాయమైన ఫర్నిచర్ గురించి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు పర్సనల్ సెక్రెటరీకి సమాచారం అందించామని యధావిధిగా ఫర్నిచర్ క్యాంప్ ఆఫీస్‌లో ఉండాలని కోరామని లేనిపక్షంలో తదుపరి చర్యలు తీసుకుంటామని డి.ఈ సురేంద్ర కుమార్ తెలిపారు.

# రెవెన్యూ మంత్రి పొంగులేటికి ఎమ్మెల్యేల శుభాకాంక్షలు

*నకిరేకల్,డిసెంబర్ 14, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రిగా పదవీ భాధ్యతలు స్వీకరించిన పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని సచివాలయంలోని ఆయన చాంబర్ నందు నకిరేకల్, తుంగతుర్తి ఎమ్మెల్యే వేముల వీరేశం, మందుల సామ్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా మంత్రికి వారు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం

### ....మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ

*చండూరు,14డిసెంబర్,ప్రభాతవార్త:*



చండూరు పురపాలక కేంద్రంలో గల అయ్యప్పస్వామి దేవాలయంలో గురువారం మున్సిపాలిటీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న తన కుమార్తె తేజస్విని పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కట్ట అంజయ్య, బొమ్మరగొని వెంకటేశం,దోటి వెంకటేశం యాదవ్, మాదగోని శ్రీనివాసులు, కోయిగూర అనిల్, ఐతరాజు మల్లేష్, స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మారమ్మకు మాజి జడ్పిటిసి శ్రద్ధాంజలి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన కోనేటి మారమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందగా గురువారం ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రద్ధాంజలి వహించారు.

# ఆరుతడి పంటలపై దృష్టిసారించాలి

*డిండి, డిసెంబర్ 14, ప్రభాతవార్త*



నేడు వర్షాభావ ప్రభావం తక్కువగా ఉన్నందున రైతులు-ఆరుతడి పంటలపై మొగ్గి చూపాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి (ఎఈఓ) ఉంద్రిపల్లి వెంకటేష్ రైతులకు సూచించారు. ఈమేరకు ఆయన మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. ఈసంరద్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుతడి పంటలైన జొన్నలు, సద్దలు, నువ్వులు, పెసర్లు, మినుములు మొదలగు పంటలను వేసుకోవాల్సిందిగా సూచించారు. అదే విధంగా ఆర్ఎఆర్ఎస్ పాలెం నందు పచ్చజొన్న విత్తనలు అందు బాటులో ఉన్నాయని, ఔత్సాహిక రైతులు పాలెం నుంచి తెచ్చు కోవాల్సిందిగా కోరారు. అదేవిధంగా నూతనంగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చినటువంటి రైతులు గతంలో రైతుబంధు పథకానికి దరఖాస్తు చేసుకోని వారు వారి పట్టాదార్ పాసుపుస్తకం జీరాక్స్, ఆధార్‌కార్డు జీరాక్స్, బ్యాంక్ పాస్‌బుక్‌తోపాటు దరఖాస్తు ఫారాన్ని నించి సంబంధిత వ్యవసాయాధికారి కార్యాలయంలో సంప్రదించాలని వెంకటేష్ సూచించారు.

# 16న నకిరేకల్‌లో బిఆర్ఎస్ సమావేశం

*కట్టంగూర్, డిసెంబర్ 14,ప్రభాతవార్త*



ఈనెల 16వ తేదీన నకిరేకల్ పట్టణంలోని సువర్ణ గార్డెన్‌లో ఉదయం పదిగంటలకు నకిరేకల్ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసినట్లు కట్టం గూర్ జడ్పీటిసి తరాల బలరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమా వేశానికి మండలంలోని బిఆర్ఎస్ శ్రేణులు, వివిధ హోదాల్లోవున్న ప్రజా ప్రతినిధులు విధిగా హాజరై సమా వేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా బలరామ్ కోరారు.

## మంత్రి ఉత్తమ్‌ను కలిసిన మండల నాయకులు

గరిడేపల్లి,డిసెంబర్ 14 ప్రభాతవార్త

నూతనంగా రా  ష్టమ ంత్రిగా బాధ్యతలు చేపట్టిన నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డిని గురువారం మండలంలోని కాం గ్రెస్‌పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ఉత్తమ్ నివాసంలో మాజి జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో రేగులగడ్డతండ, అబ్బిరెడ్డి గూడెం, గరిడేపల్లి కి చెందిన వెంకటేశ్వర్లు(విటి),ఎం  పిటిసి బాణోతు రాములు నాయక్, ఉపేందర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు కలిసి మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావ డం హుజుర్ నగర్ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం ఈప్రాంతానికి ఎంతో మేలు జరుగు తుందన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే నియోజకవర్గం వ్యాప్తంగా



అనేక అభివృద్ధి పనులు చేపట్టిన ఉత్తమ్ ఇప్పుడు ఎంతో ప్రాధాన్యతగల సివిల్ సప్లయ్, ఇరిగేషన్ మంత్రిగా బాధ్యతలు చేపట్టటంతో నియోజక వర్గంలోని అన్ని మండలాలు ఎంతో అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.

## బ్రాంచ్ పోస్టు ఆఫీస్ ముందు నిరసనలు

చౌటుప్పల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త



ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ కేంద్రం నాయకత్వం పిలుపు మేరకు గురువారం బ్రాంచ్ పోస్ట్ ఆఫీసు, సబ్ పోస్ట్ఆఫీస్ ముందు తమ న్యాయమై డ ఇమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.బికోజి, ఆర్.శ్రీనివాస్, ఎండి.మసూద్, ఎ.కాశయ్య, బి.రామస్వామి, చిరంజీవి, పాండు నాయక్, పాపిరెడ్డి, కిషన్‌రావు తదితరులున్నారు.

## ఎక్కడికక్కడే నిలిచిపోయిన తపాలా సేవలు

మునుగోడు డిసెంబర్ 14 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా తపాలా సేవలు ఎక్కడికక క్కడే నిలిచిపోయాయని గ్రామీణ తపాలాఉద్యోగుల సంఘ మండల అధ్యక్షుడు ఎం.శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలో గ్రామీణ తపాలాఉద్యోగుల సంఘం పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిర్వహిస్తున్న నిరవధిక సమె ్మ గురువారం 3వరోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ సమ్మె ప్రభావంతో ఉత్తరాల బట్వాడా నిలిచిపోయిందన్నారు. ఉపాధిహామీ కూలీలకు చెల్లించవలసిన డబ్బులతోపాటు రైతుల లావాదేవీలు కూడా జరగకుండా తపాలా వ్యవస్థ పూర్తిగా స్థంభించిపోయిందన్నారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకుసమ్మె కొనసాగిస్తామని ఎట్టి పరిస్థితుల్లో సమ్మె నిలిపివేసేదిలేదన్నారు.మా సమ్మెకు ప్రజాసంఘాలు, మేధావులు,



రైతులు మద్దతు తెలపాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నగేష్,ఉపాధ్యక్షులు జి.అరుణ,గౌరవ అధ్యక్షులు యాదగిరి స్వామి, దుర్గాభవాని, యాదయ్య, దివ్య, యూసుఫ్, రాధ, గణేష్, లావణ్య, సింధు, లహరి తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ-జడ్చర్ల రహదారిపై ఆటో కార్మికులు దర్నా

పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్14,ప్రభాతవార్త:



తమకు న్యాయం చేయమని కోదాడ-జడ ్చర్ల ప్రధాన రహదారిపైన అంగడిపేట ఎక్స్-రోడ్డు వద్ద గురవారం నాడు మండలంలోని ఆటో కార్మికులు దర్నా నిర్వహించారు,ఈ స ందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సులో మహిళకు ఉచితంగా ప్రయాణ సౌకర్యాం కల్పించడం వల్ల ఆటోల్లో ఎవరు ఎక్కడం లేదని,దీంతో మా జీవనోపాధి కష్టంగా మారిందని ఆవేధన వ్యక్తం చేశారు,వెంటనే ఆటో కార్మికులను అదుకోవాలని డ్రైవర్లు వేడుకున్నారు.

## వేసంగి పంటలకు సాగర్ నీటిని విడుదల చేయాలి - సిపిఐ

గరిడేపల్లి,డిసెంబర్ 14 ప్రభాతవార్త



సాగర్ ఆయకట్టు పరిధిలో వేసంగి పంటలకు విడుతలవారీగా సాగర్ నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవా లని మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు.గురువారం గరిడేపల్లిలో ఆయన విలేక రులతో మాట్లాడుతు రెండవపంటకు విడుతలవారీగానైనా సాగు నీటిని విడుదల చేసే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. నీటిపారుదల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సాగునీటి విడుదల విషయంలో చొరవ తీసుకోవాలని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాగర్‌లో నీళ్లున్నప్పటికి వానాకాలం పంటకు సాగు నీటిని విడుదల చేయకపోవడంతో వేల ఎకరాల భూములలో పంటలు వకేయక బీడు భూములుగా మారా యని తెలిపారు.సాగర్ నీటిని ఆరుతడుల రూపంలో రెండు,మూడు సార్లు ఇచ్చి చెరువులు, కుంటలు నింపితే  భూగర్భజలాలు పెరిగి కనీసం బోర్లు, బావులు, చెరువులు,కుంటల కింతనైనా వేసంగి పంటలను రైతులు పండించుకుంటారని తెలిపారు. ఆయకట్టు రైతులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, మంత్రి ఉత్తమ్ రైతుల పక్షాన ఆలోచించి వెంటనే నీటిని విడుదలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుని విడుదల తేదిలను ప్రకటించాలని కోరారు.

## ఫైలాన్ బస్తి దవఖానను వెంటనే తెరిపించండి

నాగార్జునసాగర్, డిసెంబర్ 14,ప్రభాతవార్త:

నాగార్జునసాగర్ ఫైలాన్ కాలనీలోని ప్రభుత్వ బస్తి దవాఖానలో వైద్య సేవలు నిలిచిపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణ సమయంలో హిల్‌కాలనీలో వంద పడకలతో ప్రభుత్వ కమలానెహ్రూ ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. అందుకు అనుబంధంగా ఫైలాన్ కాలనీలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖాన ద్వారా ఫైలాన్ ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయి. ఈ మధ్యకాలంలో ఆసుపత్రిని బస్తీ దవఖానగా మార్చడం జరిగింది. అందుకు సంబందించి పనులు జరుగుతున్నందున కాలనీ ప్రజలకు వైద్య సేవ నిలిచిపోయాయి. కానీ ఇక్కడి ప్రజలు హిల్‌కాలనీకి ఆస్పత్రికి వెళ్ళలేక ఇబ్బందులు పడుతున్నారు. ఫైలాన్ కాలనీ ప్రజలు ఆరోగ్య సేవల కొరకు హిల్ కాలనీ వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్నారు. వృద్దులు, మహిళలు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు అంత దూరం వెళ్ళడానికి కష్టమవుతుంది. కాబట్టి ఈ ఆసుపత్రిని వెంటనే తెలిరిపించగలరని ప్రజలు కోరుతున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలి

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త

త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్‌గౌడ్ డిమాండ్ చేశారు. నారాయణపురంలో ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల ను పెంచిన తర్వాతే ఎన్నికలను నిర్వహించాలన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తూ బిసిలకు సముచిత స్థానం కల్పించాలన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

### తొమ్మిది తులాల బంగారం అపహరణ

కోదాడ రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త

తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడిన సంఘటన చోటుచేసుకున్నట్లు పట్టణ సిఐ టి. రాము తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం స్థానికంగా కరూర్ వైశ్య బ్యాంకు ఎదురు సందులో ఇనకొల్లు అరుణ ఉదయం ఇంటికి తాళం వేసి స్కూల్‌కు వెళ్లింది. మద్యాహ్నం తిరిగి ఇంటికి వచ్చి చూసే సరికి ఇంటికి వేసిన తాళం పగులకొట్టి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలోని 9 తులాల బంగారు ఆభరణాలను గుర్తు తెలియని దుండగులు బీరువా తాళం పగులకొట్టి అపహరించారు. అదే విధంగా ఇంట్లో కింద భాగంలో ఉండే గుండెపంగు రాజ్యం అనే మహిళ ఇంట్లో కూడా దొంగతనానికి ప్రయత్నించారు. భాదితురాలు ఇనుకొల్లు అరుణ ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రాము తెలిపారు.

## మీ సేవా కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్డీవో


**మునగాల, డిసెంబర్ 14 ప్రభాతవార్త ;** మండల కేంద్రంలోని మీ సేవా కేంద్రాలను గురువారం కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ధరఖాస్తులను మీ సేవా కేంద్రాల్లో సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వం నిర్ణ యించిన ధరలను మాత్రమే మీ సేవా కేంద్రాల నిర్వాహ



కులు తీసుకోవాలని లేనిచో తగు చర్యలకు భాద్యులు అవుతారని హెచ్చరించారు. ఆయన వెంట స్థానిక తహసీల్దార్ ఆంజనేయులు, గిర్ధావర్ రాధారెడ్డి ఉన్నారు.

## ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



మండలంలోని మాంద్ర కక్కిరేణి శివారులో ఇటీవలి రామ భక్తుడు ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు నిర్మించిన స్వర్ణగిరి శ్రీశ్రీపట్టాబి రామాలయం మరియు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయాలలో నియోజక వర్గ శాసన సభ్యులుగా గెలిచిన నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పుష్ప దంపతులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక వేదాశీర్వచనములు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు పూర్తి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అకుంఠిత దీక్షతో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఎదుర్కొని ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసిందుకు లింగారెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా ఆలయానికి చేరుకునే మార్గంలో రహదారి వేయించాలని గత ప్రభుత్వంలో ఉన్న వారికి ఎన్ని సార్లు విన్నవించుకున్నా వారు అందుకు సహకరించలేదని, కానీ తాను అతి త్వరలో ఆలయానికి రోడ్డు మార్గం ఏర్పాటు చేసి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గాయం శ్యాంసుందర్ రెడ్డి, కర్నాటి రమా దేవి, శ్రీనివాస్, ఆలయ నిర్మాణానికి  సహకరించిన దాతలు, భక్తులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి

**సీతక్కను కలిసిన వెంకటాపూర్ నాయకులు**
**హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన వెంకటాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూర్యనారాయణ**
**వెంకటాపూర్ మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు మూడ వీరేష్**



**ములుగు, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** ములుగు ఎమ్మెల్యేగా ఎన్నికై సిఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన డా. దనసరి అనసూయ సీతక్కను హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ అధ్యర్యంలో వెంకటాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకా ంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల ఎస్టీ సెల్ మూడ వీరేష్, రామంజపూర్ సర్పంచ్ తుమ్మేటి రాజిరెడ్డి, నారాయణగిరి పల్లె సర్పంచ్ మాడ ప్రకాశ్, బూర్గుపేట సర ్పంచ్ చేడ సారంగం, సింరకుంట పల్లె సర్పంచ్ భాస్కర్ల రాంబాబు, కేశపూర్ సర్పంచ్ కొయ్యల జయలక్ష్మీ, నర్సాపూర్ సర్పంచ్ పాముకుంట్ల భద్రయ్య, భౌసింగ్ పల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు బొడ్డు రామన్న, వక్కల రాజేందర్, పబ్బ రవి, మాట్ల ప్రతాప్ రెడ్డి, యాట నర్సయ్య, జర్పుల శ్రీను తదితరులు కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రి సీతక్క స్వగ్రామానికి బస్సు సౌకర్యం


**సంతోషంలో జగ్గన్నపేట, పత్తిపల్లి, పొట్లాపూర్ గ్రామస్థులు**
**ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**వరంగల్ 2 డిపో మేనేజర్ సురేష్, ఏడిఎం జ్యోత్స్న**



**ములుగు, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మ ంత్రి డా. దనసరి అనసూయ సీతక్క స్వగ్రామం జగ్గన్నపేటకు గురువారం బస్సు ప్రారంభమైంది. దీనితో జగ్గన్నపేటతో పాటు పత్తిపల్లి, పొట్లాపూర్‌తో పలు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ములుగు నుండి జగ్గన్నపేట గ్రామానికి ఆర్టీసీ బస్సు నడుస్తుండగా, ప్యాసింజర్లు సరిగా బస్సులో ఎక్కడం లేదని, దీనితో ఆర్టీసీకి నష్టం వస్తుందని, ఆర్టీసీ అధికారులు బస్సును రద్దు చేశారు. ఎన్నో సార్లు ప్రజలు ఈ రూట్‌లో బస ్సను పునరుద్ధరించాలని కోరినప్పటికీ ఎవరు పట్టించుకోలేదు. దీనితో నిరాశ చెందిన ప్రజలు విధిలేక ఆటోలు, జీపులు, టాటా ఏసీలలో ప్రయాణం చేస్తుండే వారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస పార్టీ అధికారంలోకి రావడం, ములుగు ఎమ్మెల్యే సీతక్క గెలుపొంది, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. దీనితో స్పందించిన మంత్రి సీతక్క ఈ ప్రాంత ప్రజల సమస్యను దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ ఉన్నతాధికారులను ఆదేశిం చారు. మంత్రి ఆదేశంతో ఆర్టీసీ అధికారులు రూట్ సర్వే జరిపి గురువారం బస్సును పునరుద్ధరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం పాలన చేపట్టడం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలోని మహిళలకు ఉచిత బస ్స సౌకర్యం కల్పించడం, బస్సు తమ గ్రామానికి రావడంతో మహిళలు అధిక సంఖ్యలో బస్సులో ఎక్కి ప్రయాణం చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. కాగా బస్సు హన్మకొండ నుండి ములుగు మీదుగా మదనపల్లి, జగ్గన్నపేట, చిన్న గుంటూరు పల్లి, పత్తిపల్లి, పొట్లాపూర్ గ్రామాలకు రోజుకు మూడు ట్రిప్పులు నడుస్తుందని డిఎం సురేష్, ఏడిఎం జ్యోత ్స్న తెలిపారు, హన్మకొండలో ఉదయం 7 గంటలకు, 11.40 గంటలకు, సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభవుతాయని, రిటర్న్ జర్నీలో పొట్లాపూర్ నుండి ఉదయం 9.20 గంటలకు, మధ్యాహ్నం 2.10 గంటలకు, సాయంత్రం 6.50 గంటలకు ఉంటుందని వారు తెలిపారు. ఆర్టీసీ బస ్స ప్రయాణం సురక్షితమని, ప్రతి ఒక్కరు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం


రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం బూరుగుపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన సుంకరి రామయ్య కుటుంబానికి గురువారం బీర్ల ఫౌండేషన్ చైర్మన్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య 50 కేజీల బియ్యం అందజేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

రాజాపేట ప్రభాతవార్త:



ఇటీవల రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన పులి వీరాంజనేయులు అనారోగ్యంతో మరణించింగా కుటుంబానికి గురువారం ఆర్థిక సహాయం రూ.8వేలను బేగంపేట హెల్పింగ్ హాండ్స్ యువకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడెల్లి రాజేష్ గౌడ్, మంత్రాలు సుమాన్, చిగుర్ల గణేష్, గౌర వినయ్, దేవనపల్లి గణేష్, గడ్డమీది మహేష్, జక్కుల రమేష్, భోగ దినేష్, పంబ నరేష్, యెల్లోజీ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రీక్రిస్మస్ వేడుకలు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



ఎంజియులో విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన వక్త వెంకట్రావు విద్యార్థులను ఉద్బోధించి మాట్లాడుతూ నైతిక జీవనానికి, త్యాగానికి, సామాజిక స్పృహకు క్రైస్తవులు ఆదర్శంగా నిలవాలని అన్నారు. విద్యార్థులు వయసు రిత్యా, ఏకాంతం కారణంగా కలిగే చెచారత్యాలకు దూరంగా ఉంటూ జీవితం పై స్పష్టత కలిగి సామాజిక స్పృహను అలవర్చుకోని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ్స డైరెక్టర్ డా॥ప్రేమ్ సాగర్, డా॥లక్ష్మల్ల మధు, డా॥శ్యాంసుందర్ తదితర అధ్యాపకులు, మహేశ్, సుకీర్తన, నిస్సి, హెప్సిబా, స్టీవెన్ తదితర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## భిక్షం మృతి పట్ల సంతాపం తెలిపిన సర్పంచ్

నార్కట్‌పల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తోటకూరి భిక్షం అనారోగ్యంతో అకాల మరణం చెందగా గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్ ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు. గురువరాం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారికి కుటుంబ సభ్యులను పరమార్శించారు. వారికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి, ఇద్దరికి గాయాలు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త



రోడ్డుపై వెళుతుండగా గుంటల కారణంగా బైక్ క్రిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువరాం నార్కట్‌పల్లి మండలం బాకి గూడెంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒడిశ్శా రాష్ట్రం రాయగఢ్ జిల్లా కడసాయి గ్రామానికి చెందిన పింటు సోబర్ తండ్రి అల్‌మోసోబర్ మరో ఇద్దరితో కలిసి అతి వేగంగా నడుపుతూ బాకి గూడెం వద్దకు చేరగా అక్కడ రోడ్డుపైన ఉన్న గుంతలలో అదుపు తప్పి బైక్ పడిపోయింది. దీంతో వెనుక కూర్చున్న ఇద్దరు వ్యక్తులలో ఒకరైన ఒడిశ్శా రాష్ట్రం రాయగఢ్ జిల్లా కడసాయి గ్రామానికి చెందిన సామ్‌సంగ్ సోబర్(25) అక్కడిక్కడే మృతి చెందగా మరో వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మచిలీపట్నం జిల్లా చెన్నపురం గ్రామానికి చెందిన తాయిల అనే వ్యక్తికి గాయాలయ్యాయి. నడింపల్లి కృష్ణబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై సైదాబాబు తెలిపారు.

## హోరాహోరీగా సాగిన చెస్ పోటీలు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త




ఎంజి యునివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో యునివర్సిటీలో నిర్వహిస్తున్న ఐసిటి ఆండ్ ఐ యుటి జట్ల ఎంపికలో భాగంగా ఉమ్మడి జిల్లాలోని కళాశాలల విద్యార్థులు నువ్వా నేనా అన్న రీతిలో పోటీపడ్డారు. గురువారం జరిగిన చెస్ పోటీలకు ఉమ్మడి జిల్లాలనుండి విశేష స్పందన లభించింది. మహిళా జట్టు 10, పురుషుల జట్లు 12 మంది పోటీ పడగా సాయంత్రం వరకు సాగిన పోటీలలో విద్యార్థులు హోరాహోరీగా పోటీ పడినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డా॥ఉపేందర్ రెడ్డి తెలిపారు. పోటీలను ఎంజియు ఓఎస్‌డి ప్రో అలువాల రవి, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డా॥మద్దిలేటి, డా॥దోమల రమేశ్, డా॥ఉపేందర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను వర్సిటీ ఐయుటి జట్టుకు ఎంపిక చేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంజియు పీడీలు డా॥మురళి, డా॥శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతర పీడీలు ఆధ్యాపకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం

## రాష్ట్ర రోడ్డు, భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి





**నల్లగొండఅర్బన్, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** గత ప్రభుత్వ పాలనలో నల్లగొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై ఎక్కడలేని నిర్లక్ష్యం వహించారని తెలంగాణ రోడ్డు, భవనాలు, సినామాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లగొండ రైతులకు సాగునీటిని అందించేందుకు కనీస ప్రయత్నం కూడా చేయకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం డా. బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఇవ్వాల నల్లగొండ, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ఆయా జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలతో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సాగునీటిపారుదల శాకామంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా సాగు నీటి ప్రాజెక్టుల స్థితిగతులు, వాటికి కావల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న అటవీ పర్మిషన్లు ఆర్ అండ్ బి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాజకీయ నాయకులు ఐదేండ్లు, పదేండ్లు అధికారంలో ఉంటారు.కానీ ప్రజలు శాశ్వతమని పక్షపాతం లేకుండా అన్ని ప్రాంతాల ప్రజల అవసరాలను సమానంగా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రాజెక్టు ఎందుకు పూర్తి కాలేదని ఆయన నీటిపారుదలశాఖ ఈఎన్‌సి ని నిలదీశారు. ఉదయం సముద్రం ప్రాజెక్టు 2014 నాటికే 90శాతం పూర తయినప్పటికి ఈ పది సంవత్సరాలు మిగిలిన 10శాతం పనులను ఎందుకు పూర్తి చేయలేక పోయారని ఆయన ప్రశ్నించారు. జిల్లాకు సంబంధించిన డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు పనులు, సింగరాజుపల్లి రిజర్వాయర్‌లు పనులు, పెండ్లిపాకల రిజర్వాయర్ బ్యాలెన్సింగ్, పనులు, గొట్టెముక్కుల రిజర్వాయర్ పనులు, పిల్లయిపల్లి కెనాల్ పనులు, నెల్లికల్ లిఫ్ట్ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉండిపోయాయని ఆయన మండిపడ్డారు. రాబోయే రోజుల్లో తాను జిల్లాకు చెందిన ఇరిగేషన్ మంత్రి, మండలిచైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అందరూ ఎమ్మెల్యేలను కలుపు కొని ప్రభుత్వం నుంచి కావాల్సిన నిధులను మంజూరీ చేయిస్తామని ఇక నుంచి జిల్లాలో ఒక్క ప్రాజెక్టు పెండింగ్‌లో ఉండకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,ఐటి పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, రవాణా, బిసిసంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ నల్లగొండ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, జైవీర్‌రెడ్డి, ఉత్తమ్ పద్మావతి, మందుల సామ్యేల్, బీర్ల ఐలయ్య, వేముల వీరేశం,కుంభం అనిల్, బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# చదరంగం పోటీలతో మేధో వికాసం

## మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి


**చిట్యాల,డిసెంబర్ 14,ప్రభాతవార్త:**



చదరంగం పోటీలు మేధో వికాసానికి దోహదం చేస్తాయని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అండర్ 14, అండర్ 17విభాగాలలోని బాలబాలికలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్)చదరంగం క్రీడా పోటీలు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ క్రీడా పోటీలను మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ చదరంగం క్రీడ వలన విద్యార్థులతో మానసిక వికాసం కలుగు తుందన్నారు. ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతిభ చూపితే రాష్ట్ర జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యమిచ్చి విద్యార్థులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులను కోరారు. ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు 60 మంది పాల్గొనగా 20 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈకార్యక్రమంలో జిల్లా క్రీడల కార్యదర్శి వాసు దేవరావు, విద్యాకమిటీ చైర్మన్ పోలేపల్లి సత్యనారాయణ, పిఆర్‌టియు జిల్లా కార్యదర్శి బాదం బిక్షపతి, మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి శరత్, ప్రధానోపాధ్యాయురాలు గోలి స్లీవమ్మ, మాధవి, రాధిక, రేవతి, మోహన్‌రెడ్డి, సైదులు, కవిత, మంజుల, రవీందర్, గఫార్, యాదయ్య, రాము, మట్టయ్య, మల్లేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాజీ సిఎం కెసిఆర్‌కు దూదిమెట్ల శివ పరామర్శ

**చిట్యాల,డిసెంబర్ 14,ప్రభాతవార్త:**



యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను చిట్యాల మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు దూదిమెట్ల శివ యాదవ్ గురువారం పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. కెసిఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# శాంతి భద్రతలకు భంగం కలగకుండా సంత నిర్వహించాలి

## - ఎస్ఐ వెంకటేశ్వర్లు

**మునుగోడు డిసెంబర్ 14 ప్రభాతవార్త:** శాంతి భద్రతలకు భంగం కలగకుండా వారాంతపుసంతను నిర్వహించుకోవాలని మునుగోడు ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం నిర్వహించిన సంత ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రోడ్లకు ఇరువైపులా కూరగాయలు,పండ్ల బండ్లను పెట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.గ్రామపంచాయితీ కార్యదర్శి చూపించిన స్థలసముదాయంలో కూరగాయలు,ఇతర వస్తువులను విక్రయదారులు విక్రయించుకోవాలని, రోడ్డు వెంట పెట్టడం వలన వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలుగు తునా న్నయని, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.సంతలో అమ్మకందారులు సహకరించి వస్తువులను విక్రయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మురళీమోహన్, పోలీస్ సిబ్బంది, గ్రామ పంచాయితీ సిబ్బంది, విక్రయదారులు తదితరులు పాల్గొన్నారు.



# కస్తూర్బా ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ప్యానల్ టీం

**పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్14,ప్రభాతవార్త:** దేవరకొండ డివిజన్ పరిధిలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయంలో గురువారం 9 మంది సభ్యులతో కూడిన సమగ్ర పరిశీలన ప్యానెల్ బృందం మండలం కేంద్రంలో కస్తూర్బాగాంధీ ఆశ్రమ పాఠశాలలోతనిఖీ నిర్వహించారు,ఈ సందర్భంగా ఉదయం అల్పహారం సమయం నుంచి సాయంత్రం జరిగే ప్రార్ధన వరకు పాఠశాలలో ఉండి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకోవడంతో పాటు పాఠశాలలో నిర్వహించే అన్ని రకాల రికార్డులను పరిశీలించడం జరిగింది, అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్యానెల్ టీం హెడ్ శ్రీనివాస్ మట్లాడుతూ జిల్లా ఆదేశాల మేరకు దేవరకొండ డివిజన్ పరిధిలోని అన్ని బాలిక పాఠశాలలను తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు,అందులోనే భాగంగా గురువారం నాడు పిఏపల్లి మండల కేంద్రంలోని కస్తుర్బాగాంధీ ఆశ్రమ పాఠశాలలోని పరిసరాలను,భోజనశాలను తరగతి గదిలో బోధన,విద్యార్థుల యొక్క ప్రవర్తనలు పరిశీలించడం జరిగింది,పాఠశాలలో విద్యార్థులకు నిబంధనల



ప్రకారంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో టీం సభ్యులు కాంప్లెక్స్ ప్రదానోపాద్యాయులు జె. శ్రీనివాస్, ఆశ్రమా పాఠశాల ప్రత్యేక అధికారి సరళ సిబ్బంది పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాల్లో అధిక వసూళ్లు చేస్తే కఠినచర్యలు - ఆర్‌డివో జగదీశ్వర్‌రెడ్డి

**గరిడేపల్లి,డిసెంబర్ 14 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన గరిడేపల్లి, గడ్డిపల్లి మీసేవా కేంద్రాలను గురువారం హుజుర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి తనికీ చేశారు. ఈసందర్భంగా అక్కడ ఉన్న వినియోగదారులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. మీసేవా కేంద్రాలలో చార్ట్‌పై ఉన్న ధరలకంటె అధికంగా వసూలు చేస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. వినియోగ దారులు ఎవరు చార్టులో నమోదు చేసినదానికంటే ఎక్కువ డబ్బులు ఇవ్వకూడదని తెలిపారు. ఈవిషయాన్ని అక్కడ ఉన్న వినియోగదారులకు ఆయన వివరించారు. ఆయన వెంట డిటిసిఎస్ రాజశేఖర్, గరిడేపల్లి తహసిల్ధార్ కవితరెడ్డి, ఆర్ఐలు సంపత్, రాంబాబు తదితరులున్నారు.



# రోడ్డు ప్రమాదంలో 12వ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ మృతి

**నల్లగొండఅర్బన్, డిసెంబర్ 14,ప్రభాతవార్త:**



రోడ్డు ప్రమాదంలో 12వ బెటాలియన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ధర్మపురి శ్రీకాంత్ చర్లపల్లి వద్ద కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అన్నె పర్తి బెటాలియన్ నుండి నల్లగొండ కు అద్దంకి హైవే మీదుగా వెళ్తుండగా చర్లపల్లి వద్ద కారు వెనుక నుండి ఢీకొనగా అక్కడికక్కడే మృతి చెందారు. మృతుని స్వస్థలం మిర్యాలగూడ ఆళ్ళగడపకు చెందిన వ్యక్తి ఇతనికి సంవత్సరం పాప ఉన్నది. పోలీస్ అధికారులు, సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు.

# అయోధ్య రామ జన్మభూమి శ్రీరామచంద్రుని అక్షింతలతో బైక్ ర్యాలీ ఊరేగింపు

భువనగిరి ప్రభాతవార్త:

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర అయోధ్య నుంచి గురువారం భువనగిరి పట్టణానికి పూజిత అక్షింతలు వచ్చిన సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్వాగత ర్యాలీ స్థానిక శబరి నగర్ అయ్యప్ప దేవాలయం నుంచి బైక్ ర్యాలీ అక్షితల కలశాన్ని పురవీధుల గుండా ఊరేగింపుగా ఆజాద్ రోడ్‌లోని శ్రీరామ భక్త భజన మండలికి చేరుకుంది. అయోధ్య నుంచి వచ్చిన కలశాన్ని అలంకరించి ప్రత్యేక వాహనంపై ఊరేగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సహా కార్యదర్శి తో భాను ప్రసాద్ మాట్లాడుతూ.. జనవరి 1వ తేదీ నుంచి ప్రతి ఇంటింటికి గడపగడపకి అయోధ్య నుంచి వచ్చిన అక్షితలు, రామ మందిర ఫోటో, రామజన్మభూమి తీర్థ క్షేత్ర వారి నివేదన పత్రం ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు శ్రీ పోత్నక్ రాఘవేందర్, జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం యాదవ్, జిల్లా కోశాధికారి చామ రవీందర్, కోకల సందీప్, పట్టణ అధ్యక్షులు కేమోజు మల్లికార్జున చారి, కార్యదర్శి సాల్వేరు వేణు, సహ కార్యదర్శి దొమ్మాట ప్రసాద్, సత్సంగ్ సతీష్, బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ మేకల భాను, కో కన్వీనర్ మార్క శ్రవణ్, భువనగిరి పట్టణ కన్వీనర్ పొన్నాల వినయ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ శ్యామ్ సుందర్ రావు, నర్ల నర్సింగ్ రావు, పడమటి జగన్మోహన్ రెడ్డి, మాయ దశరథ, రత్నపురం బలరాం, నరసింహ చారి, రమేష్ కోటి, బజరంగ్దళ్ గోరక్ష ప్రముఖ్ నమిలే నవీన్, గుండెబోయిన శంకర్, విహెచ్పి మండల అధ్యక్షులు కుండే శ్రీరాములు, కార్యదర్శి రెడ్డబోయిన బాలరాజు, విహెచ్‌పి భువనగిరి ప్రఖండ సంఘటన కార్యదర్శి పూస శ్రీనివాస్, ఏబీవీపీ సుర్వి మణికంఠ, హిందు వాహిని రత్నపురం ప్రవీణ్, రామ్ రాజ్, మహేష్ పాల్గొన్నారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త

# చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## -బాధితులకు న్యాయం చేయాలి

మోటకొండూర్, ప్రభాతవార్త :

మోటకొండూరు మండలం కేంద్రంలోని స్థానిక పోలీసు స్టేషన్‌లో గత ఫిబ్రవరిలో నమోదైన కేసును తాత్సారం చేయకుండా వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భూమండ్ల శోభ వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో గత 12.02.2023లో బుగ్గ పర్వతాలు బంట్రోతూ నాగరత్నంపై 417,420,465,468,471,504, ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ ప్రకారం నమోదైన కేసు వివరాలను స్థానిక పోలీసు స్టేషన్‌లో అడిగి గురువారం తెలుసుకున్నారు. నకిలీ ధృవపత్రాలు సృష్టించి మహిళలను అని కూడా చూడకుండా బూతులు మాట్లాడుతూ భయభ్రాంతులకు గురి చేశారని ఆమె పేర్కొన్నారు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయినప్పటికి కనీసం విచారణ చేపట్టడం లేదని ఆలస్యం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కేసు నమోదైన వారిని రిమాండ్ చేసి బాధితులకు తగిన న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన చేపడతామని అన్నారు.



# అసెంబ్లీ స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

నూతన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కి యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహాస్వామి ఆశీస్సులు ఉండాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరుకున్నారు. గురువారం అసెంబ్లీ సమావేశాల్లో ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యుడు బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ప్రొటెం స్పీకర్‌గా ఉన్న అక్బరుద్దీన్ ఒవైసీ అధ్యక్షతన ఏకగ్రీవంగా నూతన మూడవ అసెంబ్లీ స్పీకర్‌గా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్‌ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. క్రమశిక్షణకు మారుపేరుగా ఎన్ఎస్‌యూఐ, యూత్ నాయకుడిగా, ఎమ్మెల్యే మంత్రిగా సుదీర్ఘ అనుబం కలిగి ఈరోజు అసెంబ్లీ స్పీకర్‌గా నియామకం కావడం శుభ దినం అని తెలిపి గడ్డం ప్రసాద్ కుమార్‌కి అభినందనలు తెలిపారు. ఆలేరు నియోజకవర్గ ప్రజల పట్ల శుభాకాంక్షలు తెలుపుతూ, శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులు ఎల్లావేళలా ఉండాలని కోరారు. తల్లి సోనియా గాంధీ తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల కోసం పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి గడపకు చేర్చేందుకు బాధ్యతాయుతంగా పనిచేస్తామని తెలియజేశారు. మా సమస్యలను అసెంబ్లీలో చెప్పుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. బడుగు బలహీన వర్గం నుండి ఈ స్థాయికి చేరుకున్నందుకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అధికార, ప్రతిపక్షలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సీఎం సీపీఆర్వోను సన్మానించిన పలువురు నాయకులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన టీపీసీసీ అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్టినేటర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి ముఖ్యమంత్రి సిపిఆర్‌ఓగా నియమితులైన సందర్భంగా తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు అంబటి చెన్న కిష్టయ్య, ఆయుష్ అనుభవ వైద్యుల సంఘం తుర్కపల్లి మండల అధ్యక్షుడు పెండెం రవిలు గురువారం బోరెడ్డి అయోధ్య రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాధారణ రైతు కుటుంబంలో జన్మించి జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తూ నేడు ముఖ్యమంత్రి సిపిఆర్‌ఓగా నియమితులు కావడం సంతోషకరమని అన్నారు. తుర్కపల్లి మండల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ రిపోర్టర్ తునికి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎమ్మెలేన బీర్ల ఐలయ్యను సన్మానించిన జిల్లా గోపాల మిత్రులు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



నూతనంగా ఎన్నికైన ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని యాదాద్రి భువనగిరి జిల్లా గోపాల మిత్రుల సంఘ సభ్యులు కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్రుల జిల్లా అధ్యక్షుడు పులెపాక రాములు, ప్రధాన కార్యదర్శి రేగు బాల్ రాజు, గౌరవ అధ్యక్షుడు వంగూరి గోవింద్, సలహాదారుడు బర్మ రాంచందర్, జిల్లా కన్వీనర్ సట్టు బాల కిషన్, కోకన్వీనర్ శికిలం కుమార స్వామి, సూపర్వైజర్ జీ.భాను చందర్, ఎగమాటి వేణు రెడ్డి, ఎస్.శ్రీకాంతన, జి.అశోక్, బీ.సుధాకర్, శ్రీను, చంద్రశేఖర్, కృష్ణ, అనిల్ పాల్గొన్నారు.

# టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఔదార్యం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మండలంలోని లింగరాజుపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సల్ల సైదులు ఇటీవల అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మృతుడు సల్ల సైదులుకు చెందిన ఇద్దరు కుమారులకు రూ.30వేల ఆర్థిక సహాయం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పిల్లలకు తమ సహాయ సహాకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, జడ్పీటీసీ నరేందర్‌గుప్తా, సర్పంచ్ ఎర్ర గీత విట్టల్‌రెడ్డి, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ఎర్ర బుచ్చిరెడ్డి, మెట్టు తిరుమలరెడ్డి, మేకల మహేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ కళాశాలల క్రీడా పోటీలలో ఛాంపియన్షిప్‌ను సాధించిన ఎస్ఎల్ఎన్ఎస్ కళాశాల

భువనగిరి ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నిర్వహించిన అంతర్ కళాశాలల క్రీడా పోటీలో స్థానిక భువనగిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళాశాల విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్షిప్‌ను సాధించారు. పురుషుల 100 మీటర్లు, 200 మీటర్లు, 800 మీటర్లు, 1500 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్, షాట్ పుట్, జావెలిన్ త్రోలో గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నారు. జావలిన్ త్రో, డిస్కస్త్రోలో సిల్వర్ మెడల్స్ బాలికల విభాగంలో లాంగ్ జంప్‌లో సిల్వర్ మెడల్, హై జంప్, 100 మీటర్ల పరుగు పందెంలో 2 బ్రౌన్జ్ మెడల్స్ సాధించడం గర్వ కారణంగా ఉందని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రమేశ్ అన్నారు. వారి విజయానికి ప్రాతినిధ్యం వహించిన వ్యాయామ అధ్యాపకులు బి.పాండురంగంకి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాకారులను, వ్యాయామ అధ్యాపకుని అభినందించారు. జి.స్నేహలత, పి.బాల్ రెడ్డి, కృష్ణయ్య, సుధా, ఎన్.శశికిరణ్, కార్తీక్ దాసరిలు క్రీడాకారులు అభినందించారు.



# మాజీ మంత్రి మల్లారెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి

__మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త__

మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పరిధిలో పేద గిరిజనులకు చెందిన 47 ఎకరాల భూములను దౌర్జన్యంగా అక్రమించడమే కాకుండా గుండాలతో బెదిరించి గిరిజనుల చేత సంతకాలు చేయించి తన పేరుపై పట్టా చేయించుకున్న మాజీ మంత్రి మల్లారెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు రవినాయక్, రాష్ట్ర కమిటి సభ్యులు పాపానాయక్, వినోద్‌నాయక్, బాబునాయక్, నాగేశ్వర్‌రావులు డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా వారు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవాపురం గ్రామపరిధిలో నిరుపేద లంబాడిల భూములను అక్రమంగా తన పేరు మీద పట్టా చేయించుకున్న మల్లారెడ్డిని, అందుకు సహకరించిన తహశీల్దార్‌లను ఇప్పటి వరకు అరెస్ట్ చేయకపోవడం శోచనీయమన్నారు. మల్లారెడ్డి అక్రమించిన భూములను తిరిగి గిరిజనులకు అప్పగించాలని, 420, ఎస్‌సిఎస్‌టి అట్రాసిటీ కేసులు



నమోదైనందున మల్లారెడ్డిని తక్షణమే అరెస్ట్ చేయాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా అందోళన చేపడుతామన్నారు.

# యువకుడిపై దాడి

## మనస్థాపంతో గడ్డి మందు తాగి మృతి

__తిరుమలగిరి 14 ప్రభాతవార్త__



మండలంలోని తొండ గ్రామంలో యువకుడిపై అదే గ్రామానికి చెందిన 8 మంది యువకులు దాడి చేయడంతో తీవ్ర గాయాలై నొప్పులు భరించలేక ఆ తరువాత గడ్డి మందు తాగి బుధవారం హైదరాబాదులోని ఆసుపత్రిలో మృతి చెందారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రూపని సతీష్(29) హైదరాబాదులో పనులు చేసుకుంటూ నివాసం ఉంటున్నారు. శాసన సభ ఎన్నికలకు ఓట్లు వేయడానికి నవంబర్ 30న తన భార్య పిల్లలతో తొండ గ్రామానికి వచ్చారు. అదేరోజు హైదరాబాదుకు వెళ్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన ఎనిమిది మంది యువకులు సతీష్‌ని పిలిచి తీవ్రంగా కొట్టారని నొప్పులు భరించలేక ఆత్మహత్య చేసుకోవడానికి గడ్డి మందు తాగినట్లు తెలిపారు. హైదరాబాదులో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం మృతి చెందాడు. మృతదేహాన్ని దాడికి పాల్పడిన యువకుల ఇంట్లో వేయడంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గ్రామంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసులు మృతుని కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి మృతదేహాన్ని తన ఇంటికి తీసుకొని వెళ్లే విధంగా చేశారు.

__ప్రాణం ఖరీదు 12 లక్షలు..?__

రూపని సతీష్ మృతికి కారణమైన ఎనిమిది మంది యువకుల కుటుంబాలకు 12 లక్షల రూపాయలు జరిమానా వేసినట్లు తెలుస్తుంది. ప్రాణాలు తీసి జరిమానాలు చెల్లిస్తారా అని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యువకుడి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి కాని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఖరీదు కట్టించడం ఏమిటని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన చిరంజీవి

__అడ్డగూడూరు, ప్రభాతవార్త :__



రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కను మండలానికి చెందిన టీపీసీసీ సభ్యుడు ఇటికాల చిరంజీవి సచివాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో మహిళలకు సముచిత స్థానం కల్పించారని కొనియాడారు. వారి వెంట డీసీసీ నాయకులు బొస్క సాగర్ పాల్గొన్నారు.

# మిర్యాలగూడ జిల్లా ఏర్పాటును ప్రకటించాలి

__మిర్యాలగూడ, డిసెంబర్ 14 ప్రభాతవార్త__



మిర్యాలగూడ జిల్లా ఏర్పాటును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించాలని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటి సభ్యులు మాలోతు దశరథనాయక్, మోహన్‌రావు, జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్‌లు కోరారు. గురువారం స్థానికంగా వారు మాట్లాడుతూ ప్రజల అభిప్రాయం మేరకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, తక్షణమే జిల్లా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రస్తుత శాసనసభ సమావేశంలో ప్రకటించాలని కోరారు. నూతన శాసనసభ్యులుగా ఎన్నికైన బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల అభీష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకపోవాలన్నారు. జిల్లా ఏర్పాటు హామీని నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ విషయమై ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు జిల్లా ఏర్పాటులో ప్రత్యేక చొరచూపాలన్నారు. ఈ కార్యక్రమంలో బంటు కవిత, జోసెఫ్, జ్వాల వెంకటేశ్వర్లు, జయరాజు, దుర్గాప్రసాద్, మురళీయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్ జమీరోద్దిన్

__మాడ్గులపల్లి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:__



త్వరలో జరుగనున్న పార్లమెంట్, గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గురువారం మాడ్గులపల్లి మండల తహశీల్దార్, సబ్ రిజిస్ట్రార్ షేక్ జమీరోద్దిన్ అధికారులతో కలిసి మండలంలోని ఇందుగుల, కోయలపాడు ఆగామోత్కూర్ గ్రామాలను సందర్శించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణకు అవసరమైన విద్యుత్, తదితర వసతులను స్థానిక బిఎల్‌ఓలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దండ జితేందర్‌రెడ్డి, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ అక్తర్‌ఆలీ, మండల రెవిన్యూ సర్వేయర్ రాము తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన 5వ వార్డ్ కౌన్సిలర్ అలక సరిత

__నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 14 ప్రభాతవార్త__



నేరేడుచర్ల మున్సిపాలీ ట 5వవార్డ్ కౌన్సిలర్ అలక సరిత గురువారం బిఆర్ఎస్‌పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌పార్టీలో చేరగా మండల కాంగ్రెస్‌పార్టీ అధ్య క్షుడు కొణతం చినవెంకటరెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, రణపంగ నాగయ్య, నూకల సుగుణమ్మ, చింతమళ్ల సైదులు, సైదా, మచ్చ శ్రీను, సైబాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ చెక్ పవర్ రద్దు

__మఠంపల్లి డిసెంబర్ 14 ప్రభాతవార్త__

మండలంలోని వర్దాపురం గ్రామానికి ఉపసర్పంచ్ బి.శంకరయ్య చెక్ పవర్‌ను రద్దుచేస్తూ డిఎల్‌పిఓ ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపిడిఓ జానకిరాములుగురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులకు సంబంధించిన ఎంబిల చెక్‌లపై సంతకాలు చేయకుండా ఇబ్బ ందులకు గురి చేస్తున్నాడని డిఎల్‌పిఓ ఎంక్వయిరీలో తేలడంతో ఉపసర్పంచ్ చెక్ పవర్ రద్దుచేస్తూ తాత్కాలికంగా ఎంపిఓకు బాధ్యతలు అప్పగించడం జరిగిందని ఆయన తెలిపారు.


# టెండర్ కం బహిరంగ వేలం వాయిదా

__మఠంపల్లి డిసెంబర్ 14 పభాతవార్త__

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో తలనీలాలు సేకరించుకొనుటకు, కొబ్బరికాయలు అమ్ముకొన ుటకు, పూలు అమ్ముకొనుటకు గురువారం టెండర్ కం బహిరంగ వేలం ఉదయం 10గంట లకు ఆలయ ప్రాంగణంలో నిర్వ హించా రు. శ్రీఆది వరాహలక్ష్మినర్సి ంహవేణుగోపాలస్వా మి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎంపి. లక్ష్మణరావు, దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కు మార్, మట్టపల్లిరావు పర ్యవేక్షణలో ఈ వేలం పాట జరిగిం ది. డిపాజిట్‌దారులు డిపాజిట్ చెల్లించి సరైన పాట పాడనందున వేల ంను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే వేలంపాట తేదీలను తెలియజేస్తామని వారు. తెలిపారు. ఈ కార ్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, పాలకమండలి సభ్యులు వెంకటనారాయణ, కంబాల రామయ్య, ఏసిరెడ్డి కామేశ్వరమ్మ, మన్నెం శేషిరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన శక్తి అధ్వర్యంలో గిరిజన ఎమ్మెల్యేలకు సన్మానం

__మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త__



ఈనెల 16న హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో గిరిజన ఎవె మ్మెల్యేలకు అత్మీయ సత్కార సన ్మాన కార్యక్రమాన్ని గిరిజన శక్తి అధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు గిరిజన శక్తి నియోజకవర్గ అధ్యక్షు లు ధీరావత్ లింగానాయక్ పేరొ ్కన్నారు. గురువారం స్థానికంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన ఎమ్మెల్యేల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గిరిజన ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు, గిరిజనులు, ప్రజలు మిర్యాలగూడ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రతాప్‌సింగ్, హన్మంతునాయక్, వెంకన్ననాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి హోటల్‌లోకి దూసుకెళ్లిన కారు

పెన్‌పహాడ్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:

అదుపుతప్పి ప్రమాదవశాత్తు హోటల్లోకి కారు దూసుకెళ్లిన సంఘటన మండల కేంద్రంలోని సీతారాంపురం వద్ద గురువారం చోటుచేసుకుంది. స్తానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సాయి కృష్ణ మండల కేంద్రంలోని సీతారాంపురం వద్ద ప్రదాన రహదారి పక్కన ఉన్న ఇంటిలో గత కొంతకాలంగా టిఫిన్ టీ సెంటర్ హోటల్ నడిపిస్తుండగా సూర్యాపేటకు చెందిన వీరారెడ్డి నెంబర్ టీఎస్ 29 ఎల్ 4155 గల కారు తానే వాహనాన్ని నడుపు నేరేడుచర్ల వెళ్లి వస్తు అదుపుతప్పి హోటల్ లోనికి దూసుకెళ్లింది. ఆ సమయంలో హోటల్ యాజమాని, కుటుంబ సభ్యులు ఎవరు లేకపోవడంతో తృటిలో ప్రమాదం తప్పింది కాగా కారు అద్దాలు పగిలిపోయాయి. కారులో ఉన్న వీరారెడ్డికి కూడా ఎటువంటి గాయాలు




కాకపోవడంతో పెను ప్రమాదం తప్పినిట్లు అయింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన పరిశీలించి వాహనాన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## సూర్యాపేట వార్త

## గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: నెమ్మాది వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:

గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం, తపాలా శాఖ వెంటనే పరిష్కరించాలని సూర్యాపేట జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని పోస్టల్ సూపరిడెంట్ కార్యాలయం వద్ద గత మూడు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెకు పూర్తి మద్దతు తెలిపి మాట్లాడారు. 150 ఏళ్ల చరిత్ర కలిగిన పోస్టల్ శాఖలో విదులు నిర్వహిస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులను పర్మినెంట్ చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటుందని వారికి ఎనిమిది గంటల పని కల్పించి ప్రభుత్వ ఉద్యోగులకు అందించిన సౌకర్యాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు పల్లెటి వెంకన్న, పోస్టల్ జేఏసీ నాయకులు జి. నాగరాజు, మదన్, ఓ లింగయ్య, పుల్లయ్య, తిరుపయ్య, లింగయ్య, సత్యం, మహిళా జీడిఎస్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

తిరుమలగిరి 14 ప్రభాతవార్త



తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామేలును ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం హైదరాబాదులో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గెలుపు కోసం తమ వంతు బాధ్యత ఎంతో ప్రతిష్టాత్మకంగా నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో బాధ్యతలు తీసుకోని పనిచేశామన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు గెలుపునకు కృషి చేశారని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్, విహెచ్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాసీం, సైదులు, బాలయ్య, కందుకూరి శ్రీను, గంగయ్య, పరుశరాములు, శ్రీనివాస్, ప్రశాంత, చిరంజీవి, శ్రీరాములు, వెంకన్న, భానుప్రకాష్, అనిల్, రామచంద్రు, గిరిబాబు, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీని పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

తిరుమలగిరి 14 ప్రభాతవార్త



మండలంలోని వెలిశాల గ్రామపంచాయతీలోని నర్సరీ, సంపద వనం, అంగన్‌వాడీ కేంద్రం, హెల్త్ సెంటర్, పాఠశాలలోని మధ్యాహ్న భోజనంను మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి మాధవరెడ్డి గురువారం పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీలో రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి మారయ్య, గ్రామ కార్యదర్శి భీమ్లా, గ్రామ వైద్యాధికారి, రెండు పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మోతె, డిసెంబర్ 14, ప్రభాతవార్త:



నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఎంపీగా మండల కేంద్రంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎంపీ నిధులు ఐదు లక్షలు మంజూరు చేయగా గురువారం మండల కేంద్రంలో సీసీ రోడ్ల నిర్మాణాన్ని సర్పంచ్ మెట్టు అలివేలు ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పాటు పడుతుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ చిన్న వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ దోసపాటి రాములు, దోసపాటి చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అద్యక్షులు బొక్క ఉపేందర్‌రెడ్డి, సామరాంరెడ్డి, మాజీ సర్పంచులు వెంకన్న, రామచంద్రరెడ్డి బొడ్డు నర్సయ్య, బొల్లం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనాన్ని అందించాలి

నాగారం 14 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని డిఎల్‌పిఓ సాంబిరెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, వన నర్సరీ, పల్లె దవాఖానా, గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి మాట్లాడారు. పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రోజు విడిచి రోజు గుడ్డు అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు గుడ్లు, పౌష్టికాహారం అందించాలని కేంద్రాల్లోని పిల్లల ఎత్తు, బరువు చూసి రికార్డులలో నమోదు చేయాలని సూచించారు. వన నర్సరీలో చనిపోయిన మొక్కల స్థానంలో నూతన మొక్కలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా చేపట్టాలని డోర్ టు డోర్ చెత్తను సేకరించి డంపింగ్‌యార్డులకు తరలించాలన్నారు. పల్లే దవాఖానాలో వైద్య సిబ్బంది గర్భిణీల వివరాలను నమోదు చేసి వారికి ఐరన్ మాత్రలు అందించాలని, వారి ఆరోగ్య వివరాలను రికార్డులలో నమోదు చేయాలన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డులను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అలాగే జిపి కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ధార శ్రీనివాస్, కార్యదర్శి జిందగిరి, హెచ్ఎం రేణుక, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబును మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ ఓబిసి విభాగం నాయకులు

సూర్యాపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త:

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన దుద్దిళ్ల శ్రీదర్ బాబును మర్యాదపూర్వకంగా హైదరాబాద్‌లో గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్‌లు తండు శ్రీనివాస్ యాదవ్, తిరుపతి రవీందర్, ఓబిసి నాయకులు గుంటి సైదులుముదిరాజు, రాష్ట్ర ఓబిసి విభాగం కోఆర్డినేటర్ బెంజారపు రమేష్‌గౌడ్, ఎస్‌సీ సెల్ రాష్ట్ర నాయకులు గంజికుంట్ల గోపీనాథ్, పేర్ల గిరియాద్, గుద్దేటి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కలిసిన మండల నాయకులు

నూతనకల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:



తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్‌ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీగల గిరిధర్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారుడు తీగల మల్లారెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల నాయకులు హైదరాబాద్‌లోని వారి నివాసంలో కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలో నెలకొని ఉన్న సమస్యల గురించి వివరించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాబాది వాసుదేవరెడ్డి, బీమిడి నారాయణరెడ్డి, యుద్ధం రెడ్డి, ఏలేటి సత్తిరెడ్డి, గుర్రం వెంకన్న, సొప్పరి ఏసు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులను పునరుద్దరించాలని వినతిపత్రం

శాలిగౌరారం 14 ప్రభాతవార్త

నల్లగొండ నుండి వయా కట్టంగూరు ఇదులూరు కలిమెరా గ్రామాల నుండి శాలిగౌరారం మండలంలోని బైరవుని బండా, ఎన్‌జి.కొత్తపల్లి, మనిమద్దె గ్రామాల వరకు ఆర్టీసీ బస్సును పునరుద్దరించి నడపాలని బైరవునిబండ సర్పంచ్ దండ రేణుక ఆర్టీసీ డిఎం మరియు ఆర్ఎంలకు వినతిపత్రం సమర్పించారు. గతంలో కరోనా కంటే ముందు ఆర్టీసీ బస్సులు నడవడం జరిగిందన్నారు. కరోనా నుండి బస్సులు ఆపేయడంతో ఇక్కడ ప్రజలు, విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. దీనికి ఆర్ఎం మరియు డిఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# వరల్డ్ స్కిల్ కాంపిటేషన్ లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

మల్యాల, ప్రభాత వార్త:

వరల్డ్ స్కిల్ కాంపిటీషన్స్ – 2024 ఫ్రాన్స్‌లో నిర్వహించుటకు షెడ్యూల్ చేయడం జరిగిందని, ఈ కాంపిటీషన్ లో పాల్గొనేందుకు గాను ఆసక్తి గల అభ్యర్థులు ఈ డిసెంబర్ 20లోగా ఆన్‌లైన్ లో స్కిల్ ఇండియా డిజిటల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులకు సుమారు 50కి పైగా నైపుణ్యాలతో పోటీపడవచ్చునని, ఇందులో ప్రధానంగా ఆటోమొబైల్ సిఎంసి మిల్లింగ్, టెక్నాలజీ, బ్రేకరీ, బ్యూటి తెరఫి, క్లౌడ్ కంప్యూటరింగ్, గ్రాఫిక్ డిజైన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, ఐటి సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఫర్ బిజినెస్ జైనరీ, వాటిలో నైపుణ్యత ప్రదర్శించేందుకు గాను జిల్లా రాష్ట్ర, ఫ్రీ నేషన్, నేషనల్, ఇంటర్నేషనల్ స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు ఈ అకవాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి కల్పన అధికారి సత్తెమ్మ తెలిపారు.

## క్రికెట్ ప్రపంచ కప్‌కు ఎంపికైన రాజన్న సిరిసిల్ల జిల్లా యువకుడు అవినాష్ రావు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ఇండియా అండర్ 19 క్రికెట్ వరల్డ్ కప్ జట్టులో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఎరవెల్లి అవినాష్ రావు ఎంపికయ్యాడు. ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన ఎర్రవెల్లి లక్ష్మణ్ రావు సుష్మ దంపతుల కుమారుడు ఎరవెల్లి అవినాష్ రావు. చిన్న నాటి నుంచే క్రికెట్‌పై మక్కువ పెంచుకున్న యువకుడు దక్షిణాఫ్రికాలో జరిగే అండర్ 19 క్రికెట్ ప్రపంచ కప్‌కు బ్యాట్స్‌మెన్, వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. పట్టుదలతో ప్రయత్నిస్తే సాధ్యం కానిది ఏమీ లేదు అని నిరూపించాడు అవినాష్ రావు. వరల్డ్ కప్‌కు ఎంపిక కావడం పట్ల రాష్ట్ర, జిల్లా, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అతని తల్లిదండ్రులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గెలిచిన... ఓడిన... ప్రజల మధ్యలోనే ఉంటా

### - స్థానిక సంస్థ ఎన్నికల్లో మా సత్తా చాటుతాం

వేములవాడ, ప్రభాతవార్త.



గెలిచిన, ఓడిన ప్రజల కష్ట సుఖాల్లో పాల్పంచుకుంటానని, జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలాన్ని చూపిస్తామని బిఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మినర్సింహా రావు అన్నారు. గురువారం వేములవాడలోని ఆయన నివాసంలో వేములవాడ నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి పెద్ద సంఖ్యలో నియోజక వర్గంలోని మండలాల నుంచి జడ్పిటిసిలు, ఎంపిపిలు, మండల అధ్యక్షులు, పార్టీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పార్టీ కార్యకర్తలను భవిష్యత్ కార్యాచరణలను ఉద్దేశించి లక్ష్మినర్సింహ రావు మాట్లాడుతూ మాకు గెలుపు, ఓటములతో పని లేదని, వేములవాడ నియోజక వర్గ అభివృద్ధి కోసం మా పార్టీ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. మాదంతా బిఆర్ఎస్ కుటుంబమని, కలిసికట్టుగా ప్రతిపక్ష పార్టీ పాత్ర వహించడంలో కీలకంగా వ్యవహరిస్తామని, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి, వేములవాడ ఎమ్మెల్యేగా గెలిచిన ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఆయా మండలాల జడ్పిటిసిలు, ఎంపిపిలు, గ్రామ సర్పంచ్‌లు, ప్యాక్స్ చైర్మన్‌లు, పట్టణ కౌన్సెలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, నియోజక వర్గ స్థాయి యువజన విభాగం నాయకులు, పార్టీ సీనియర్ కార్యకర్తలు, నాయకులు తదితరులున్నారు.

## అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

చందుర్తి, ప్రభాతవార్త.



కులం పేరుతో దూషించారని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చందుర్తి మండలం మల్యాల గ్రామంలో వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి గురువారం విచారణ చేపట్టారు. డీఎస్పీ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మల్యాల గ్రామానికి చెందిన రొండి బాలవ్వ అనే మహిళా రైతు ఇదే గ్రామానికి చెందిన పులి వికాస్, పల్లికొండ లక్ష్మి, పల్లికొండ మంజూల కలిసి తమ వ్యవసాయ భూమిని అక్రమంగా దున్నుతున్నారని ఈ నెల 9న బాలవ్వ వారిని ప్రశ్నించింది. దీంతో వారు ఆవేశానికి లోనై తనను కులం పేరుతో దూషించారని బాలవ్వ చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి గురువారం విచారణ చేపట్టారు. ఈ విచారణలో చందుర్తి ఎస్ఐ అశోక్ పాల్గొన్నారు.

## వాగేశ్వరీలో వర్క్‌షాప్

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నవిద్యార్థులకు ఫ్రంట్‌ఫైండ్ టెక్నాలాజీస్ అనే అంశంపై టాస్క్ ఆద్వర్యంలో మూడు రోజులపాటుగా జరిగే వర్క్‌షాప్ ను గురువారం కళాశాల చైర్మన్ గంఢ్ర శ్రీనివాస్ రెడ్డి ప్రారంబించారు. కళాశాల సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ వలన విద్యార్థులు తాము సొంతంగా వెబ్‌సైట్‌ను రూపొందించుకొని దానిలో వారియొక్క నైపుణ్యాలను పొందు పర్చుకోవచ్చని తెలిపారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ సీ.హెచ్ శ్రీనివాస్‌మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృదా చేసుకోకుండా నూతన పరిజ్ఞానంపై దృష్టిపారించి క్రొత్త టెక్నాలజీ నేర్చుకోవాలని తెలిపారు.టాస్క్ ట్రెనర్ సిరిచందన విద్యార్థులకు ఫ్రంట్ ఎండ్ టెక్నాలాజీస్‌గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి,ఎన్ చంద్రమౌళి,శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబుకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

ముత్తారం, ప్రభాతవార్త.



రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మొదటి సారి కీలక మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆకాంక్షించారు.

## బిఎల్‌ఓలతో తహాశీల్దార్ సమావేశం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం తహాశీల్దార్ బండి రాజేశ్వరీ గురువారం తహాశీల్దార్ కార్యాలయంలో బిఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఓటరు లిస్ట్ స్పెషల్ సమ్మరి రివిజన్ 2024పై ఈ సమావేశాన్ని చేపట్టారు. 01.01.2024 నాటికి 18 సంవత్సరాలు పైబడిన యువతీ, యువకులకు ఫారం 6 ద్వారా ఓటరు నమోదు చేయాలని, అదేవిధంగా చనిపోయిన, గ్రామం నుంచి వెళ్లిపోయిన, వివాహం జరిగిన వెళ్లిన వారికి ఫారం 7, ఫారం 8 ద్వారా ఇంటి నెంబర్ వారీగా, కుటుంబం అంతా ఒకే పోలింగ్ కేంద్రం వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహాశీల్దార్ ఉదయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, గిర్దవార్ శ్రీధర్, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

## ఏబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రాకేష్

మల్యాల, ప్రభాత వార్త:



అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మండల కేంద్రమైన మల్యాలకు చెందిన మల్యాల రాకేష్ నియమితులయ్యారు. ఏబివిపి 69వ జాతీయ మహాసభలు ఢిల్లీలో జరిగిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కమిటిని ఏర్పాటు చేశారు. ఇందులో ఇప్పటికే కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి జిల్లా కరీంనగర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న రాకేష్ ని రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించారు. మండల కేంద్రమైన మల్యాల చెందిన రాకేష్ కి ఈ అవకాశం లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మహిళలు

మల్యాల, ప్రభాత వార్త:



రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణానికై మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మల్యాల మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయం వద్ద మహిళ సంఘ నాయకులు సిఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సిఎం ప్రవేశపెట్టిన మహా లక్ష్మి ఉచిత బస్ సౌకర్యం వల్ల మహిళలకు ఉచిత ప్రయాణంతో పాటు భద్రత కూడా కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు అంజలి, ప్రతినిధులు రజిని, శ్యామల, పుష్పలత, సుమలత, అకౌంటెంట్ సరితతో పాటు వివిధ గ్రామాలకు చెందిన వారు పాల్గొన్నారు.

## మల్యాలలో తపాలా ఉద్యోగుల సమ్మె



మల్యాల, ప్రభాత వార్త:

ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం మల్యాల మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ ముందు గ్రామీణ తపాలా ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లను అమలు పరచాలని, సివిల్ సర్వేంట్ హోదా కల్పించి సీనియర్లకు ఇంక్రిమెంట్ ఇవ్వాలని, టార్గెట్ల పేరుతో ఉద్యోగులను వేధింపులను నిలిపివేయాలని, కమలేష్ చంద్ర కమిటి ఇచ్చిన నివేదిక ప్రకారం ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపాల ఉద్యోగులు చాంద్, బొజ్జ నర్సయ్య, శ్రీనివాస్, భాస్కర్, సర్వర్, వాసు, కృష్ణ, నవీన్, మురళి, అలేందర్ తో పాటు పలువురు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ జయబాబుపై అవిశ్వాసం

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 14 (ప్రభాతవార్త)

రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాం గ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరం నేరేడుచర్లలో రాజకీయ పరిస్థితులువేడెకా క్కియి.బిఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబుపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలనికోరుతూ గురువారం సూరా ్యపేట జిల్లా కలెక్టర్ కార్యాల యం లోప ల్యవేక్షణాధికారి వాజి ద్‌కు, నేరేడుచర్ల మున్సిపాల్టీ కారా ్యలయంలో కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లుకు10మంది కౌన్సిలర్లు కలిసి దరఖాస్తు అంద జేశా రు.మున్సిపాల్టీలో మొత్తం 15 మంది కౌన్సిలర్లు ఉండగా 10మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతు తెలుపుతూ దరఖాస్తులో సంతకాలు చేశారు.ఈ సందర్భం గా కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొణతం చినవెంకటరెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్లు రణపంగ నాగయ్య,సూకల సుగుణ,బచ ్చలకూరి ప్రకాశ్,బైరెడ్డి జితే ందర్‌రెడ్డి,కుంకు సులోచన,సిపిఎం పార్టీ కౌన్సి లర్ కొదమగుండ్ల సరితతోపాటు బిఆర్ఎస్‌పార్టీ కౌన్సిలర్లు అలక సరిత,బాణోతు లలిత,వేమూరి నాగవేణిలు కూడా అవిశ్వాసం పెట్టడానికి మద్దతు తెలిపారు.మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి ఇటీవల తన పదవికి,బిఆర్ఎస్‌పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరి హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన విషయం విదితమే.దీంతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌కోసం ఎన్నిక నిర్వహించే అవకాశం ఉంది.కలెక్టర్ ఆదేశాలు వచ్చిన అనంతరం నూతన చైర్మన్,వైస్ చైర్మన్‌ను ఎన్ను కోను న్నారు.ఈ కార్యక్రమంలో పాలకీడు ఎంపిపి భూక్య గోపాల్,నేరేడుచర్ల పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు సూకల సందీప్‌రెడ్డి,కాంగ్రెస్‌పార్టీ నాయకులు రాచకొండ అజయ్,కొణతం సీతా రాంరెడ్డి, పాండు నాయక్, గజ్జల కోటేశ్వరరావు,సైదా,సైదాల్,చిత్తనూరి సత్యనారాయణ,పాల్వాయి కృష్ణమూర్తి,సిపిఎం పట్టణ ప్రధాన కార్యదర్శి కొదమగుండ్ల నగే ష్,నాయకుడు కుంకు తిరపతయ్య తదితరులు పాల్గొన్నారు.మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబుపై 10మంది కౌన్సిలర్లు ఒకవైపు అవిశ్వాసం తీర్మానానికి దరఖాస్తు చేసుకోగా మరోవైపు అనారోగ్య కారణాల వల్ల మూడు నెలల సెలవు కోరుతూ జయబాబు,మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వ ర్లు దరఖాస్తు ఇచ్చారు.అవిశ్వాస తీర్మానం దరఖాస్తు చేసిన రోజే చైర్మన్ జయబాబు సెలవుపై వెళ్లడం పట్టణంలో చర్చనీయాంశమైంది.



# అసమర్థ పాలనకు నిదర్శనం

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 14 (ప్రభాతవార్త)

పార్లమెంట్‌పై అగంతకులు దాడి చేయడం దేశాన్ని పాలిస్తున్న పాలకుల అసమర్థతకు నిదర్శనమని సిపిఐ జిల్లా కార ్యవర్గసభ్యులు,తెలంగాణ వ్యవసాయకారి ్మకసంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజనాయుడు ఆరోపించారు.గురువారం ఆయన నేరేడుచర్ల సిపిఐ కార్యాలయం ప్రజాభవన్‌లో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట ్‌లో కాపాడలేకపోయిందని అలాంటిది దేశాన్ని ఏం కాపాడుతుందని,లోక్‌సభ సమావేశాల్లో స్మోక్‌బాంబు ఘటనకు నైతిక బాధ్యత వహించి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తక్షణమే రాజీనామా చేయాలని తానురాజీనామా చేయకపోతే రాష్ట్రపతి జోక్యం చేసుకొని హోం మంత్రిని భర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లోక్‌సభలోకి చొరబడ్డ దుండగులైన సాగర్‌శర్మ,మనోరంజన్‌లకు పాస్‌లు ఇచ్చిన మైసూర్ ఎంపి ప్రతాప్‌సింహాను పార్లమెంట్ నుంచి శాశ్వతంగా బహిష్కరించాలని,పది సంవత్సరాలపాటు అతడు ఎన్నికల్లో పోటీ చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశానికి సిపిఐ నాయకుడు గోరుగంతం శ్రీను అధ్యక్షత వహించగా మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి,కత్తి శ్రీనివాసరెడ్డి,రావుల సత్యం,ఎ.లక్ష్మి,చిలకరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాల లైబ్రరీకి పుస్తకాల వితరణ

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 14 (ప్రభాతవార్త)

నేటి యువతరంలో పుస్తక పఠనంపై ఆసక్తి కలిగిస్తూ వారిని చైతన్యపరుస్తున్న ఫుడ్‌ఫర్ థాట్ అనే స్వచ ్ఛంద సంస్థ గురువారం హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లైబ్రరీకి రూ.50వేల విలువైన పుస్తకాలను ఆ సంస్థ చైర్మన్ మాధవిశర్మ కళాశాల ప్రిన్సిపల్ మల్లి ్రరెడ్డి భీమారు ్జన్‌రెడ్డికి అందించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మల్లి ్రరెడ్డి భీమారు ్జన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మేధావుల రచనలు,సాహిత్యం చదవడం ద్వారా వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవచ్చన్నారు.కళాశాల గ్రంథపాలకులు నాగరాజు మాట్లాడుతూ పుస్తకాలు చదవడం ద్వారా పోటీ పరీక్షల్లో విజేతలుగా మారడానికి అవకాశం ఉందన్నారు.విద్యార్థుల్లో భాషానైపుణ్యాలు సైతం పెంపొందుతాయని విద్యార్థులు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్య క్రమంలో సంస్థ సమన్వయకర్త కావేరి,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి డిసెంబర్ 14 (ప్రభాతవార్త)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మీచెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రో క్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్,మ ట్టపల్లిరావు,క ార్యనిర్వహణాధికారి సిరికొండ నవీన్,అర్చకులు రామాచార్యులు,ప ద్మనాభాచార్యులు,బద రీనారాయణచార్యులు,లక్ష్మీనర్సి ంహమూర్తి,ఆంజనేయాచార్యులు,భక్తు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

# వైభవంగా సాయినాధుని పల్లకీసేవ ఉత్సవం

మేళ్లచెరువు డిసెంబర్ 14 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీషిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీసేవ ఉత్సవం, పంచామృత ాభిషేకవ లులు,హా రతులు,స ాహస్రనామ అర్చ నలు,గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో కొంద ాపాక రాధాకృష్ణవ ూర్తిశర్మ, శివవిష్ణువర్ధన శర్మ,శివధన ంజయ ాశర్మ,సురేంద్రశర్మతోపాటు అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 14 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ మండలపరిధిలోని లింగగిరిగ్రామంలో సెమీక్రిస్మస్ సందర్భంగా లూథరన్ మిషన్ ఆఫ్ సాల్వేషన్,హైద్రాబాద్ సంస్థవారు 100మంది పేదలకు చలికాలంలో రక్షణ కోసం ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లూథరన్ మిషన్ ఆఫ్ సాల్వేషన్ ప్రెసిడెంట్ రేవ.సోలోమన్ మామిడి,రెవ.సినీయోన్ శామిల్ మామిడిలు ఈ దుప్పట్ల సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో రాపోలు ఫిలిప్,సూపర్‌వైజర్ కుర్రి ఏసురాజు,దేవసహాయం,దయాకర్,మేడి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆటోయూనియన్ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి



నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 14 (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత బస్ సౌకర ్యం కలి ్పంచడంపట్ల జీవనోపాధి కోల్పోతున్నామని ప్రభుత్వం గమనించి జీవనోపాధి కల్పి ంచాలని నేరేడుచర్లలో గురువారం ఆటోయూనియన్ ఆధ ్వర్యంలో తహసిల్దార్ సైదులుకు వినతిపత్రం అందజేశారు.రూ.20వేలు ప్రమాదబీమా కలి ్పంచాలని,సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని,బీమా పిట్‌నెస్ ఉచితంగా అమలుచేయాలని,పోలీసుల వేధింపులు నిలిపివేయాలని,ఆటోలకు అడ్డాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నీలా రామూ ర్తి,ఎస్.కె.హఫీస్,పాల్వాయి రమేష్,యజమానులు తీగల శ్రవణ్,పల్లె శాంతయ్య,సంజీవరెడ్డి,షేక్ మీరా,షేక్ అజాం తదితరులు పాల్గొన్నారు.

## బ్రాస్లెట్ పోగొట్టుకున్న వ్యక్తికి క్షణాల్లో అందజేసిన వైనం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనానికి వచ్చిన హయత్ నగర్‌కి చెందిన సాయి దుర్గ కుమార్ దర్శన అనంతరం బయటకు వెళ్తున్న దారిలో తన చేతికి గల సుమారు రూ.1,50,000 విలువ గల రెండున్నర తులాల బ్రాస్లెట్ పోగొట్టుకోవడం జరిగింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ మమత ఎస్పీఎఫ్ జమిందార్ రామకృష్ణ అట్టి బ్రాస్లెట్‌ను గమనించి మైకులో భక్తులను పిలిపించడం జరిగింది. వారి యొక్క వివరాలు తెలుసుకొని అట్టి బ్రాస్లెట్‌ను డిఈఓ భాస్కర్ శర్మ, ఏఈఓ శ్రవణ్ కుమార్, డ్యూటీ ఆఫీసర్ రాజయ్య ఆధ్వర్యంలో అందజేశారు.

## రాజన్నను కలిసిన పలువురు కాంగ్రెస్ నాయకులు

మోత్కూర్ ప్రభాతవార్త:



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని గురువారం మోత్కూర్ మండల కాంగ్రెస్ నాయకులు కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మోత్కూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, మోత్కూర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బందెల రవి తదితరులు పాల్గొన్నారు.




## అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి: బీజేపీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో గురువారం భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా రథసారథి పి.వి.శ్యామ్ సుందర్ విచ్చేసి పత్రిక సమావేశం ఏర్పాటు చచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలు బీజేపీ కైవసం చేసుకుంటుందని, తెలంగాణ ప్రజలు బీజేపీ మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా భోనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని, యాదగిరిగుట్ట కొలనుపాక రాజాపేట గడికోట భోనగిరి కోట కలుపుతూ పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తామని శ్యామ్ సుందర్ తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఆరు పక్కనపెట్టి మొదలు పేద ప్రజలు అందిరికీ కూడా రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్, పిట్టల అశోక్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కాయతి బాల్ రెడ్డి, శీలం పాప రెడ్డి, స్థానిక ఎంపీటీసీ దాచుపల్లి రాజు, బెడిద కృష్ణ, సత్యనారాయణ, పాల చైర్మన్, గాండ్ల నర్సింగరావు, పట్టణ అధ్యక్షులు ఎర్రగోకుల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 26 సిపిఐ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలి

మోత్కూర్ ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మోత్కూర్ మండల కౌన్సిల్ సమావేశం గురువారం మోత్కూర్ పట్టణంలోని కేఆర్ భవన్‌లో చాపల అంజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిందని, నాటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల కొరకు నిరంతరం పోరాటం చేస్తున్నదని, దున్నేవానికి భూమి కావాలని, గీసే వాడిదే చెట్టు నినాదంతో పోరాటం సాగించిన పార్టీ అని, వ్యవసాయ కూలీలను కూడగట్టి కూలీ రేట్లు పెంచాలని అనేక పోరాటాలు చేసిన పార్టీ అని వారు తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్ర నేటి యువతరం చదవాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అన్నపు వెంకట్, తెలంగాణ ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు బుసిపాక నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కార్యదర్శిలు



జిట్ట రాములు, వల్లపు అంతయ్య, చేతరాశి సత్తయ్య, దొండ రాములు, బోడ సోమ నరసయ్య, పెండెం వెంకటేశ్వర్లు, దొండ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి, పలువురు మంత్రులకు యాదాద్రి ప్రసాదం అందజేసిన ఇంజ నరేష్

రాజాపేట ప్రభాతవార్త:



డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహలకు గురువారం రాజాపేటకు చెందిన మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇంజ నరేష్ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి అభిషేక లడ్డు ప్రసాదం అందజేసి ప్రత్యేక కండువాతో సత్కరించారు. వారికి కేటాయించబడిన సెక్రటేరియట్ ఛాంబర్‌లో పూజా కార్యక్రమానికి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇంజ నరేష్ హాజరై వారికి హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం చేనేత పరిశ్రమ పరిరక్షణకు చర్యలు చేపట్టాలి

**-చేనేత కార్మిక సంఘం ర్రాష ప్రధాన కార్యదర్శి పాషికంటి లక్ష్మీనర్సయ్య**

మోత్కూర్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికైన కొత్త ప్రభుత్వం, చేనేత పరిశ్రమ పరిరక్షణ చర్యలు చేపట్టాలని, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాశికంటి లక్ష్మీనర్సయ్య ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో, పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన, చేనేత మిత్ర, చేనేతకు చేయూత, చేనేత బీమా, పథకాలను కొనసాగిస్తూ, చేనేత సహకార వ్యవస్థను బలోపేతం చెయ్యాలని కోరారు. రాష్ట్రంలో చేనేత సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించి, సంఘాల ద్వారా చేనేత కార్మికులకు పనికల్పించి, సంఘాలలో ఉత్పత్తి అయిన బట్టలను టేస్కో కొనుగోలు చేసి, కార్మికులకు పనికల్పించాలని కోరారు. ఇండ్లు లేని నిరుపేద చేనేత కార్మికులకు హౌజ్ కం వర్క్ షెడ్ నిర్మాణానికి రూ.10లక్షలు



ఇవ్వాలని, హెల్త్ కార్డులు లాంటి, సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలని, చేనేత బీమా వయస్సుతో నిమిత్తం లేకుండా అమలు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి పోచం కన్నయ్య, చేనేత కార్మికులు జల్ది సోమయ్య, గుర్రం అంబ దాస్, దోర్నాల మచ్చగిరి, కందుల వెంకన్న, వల్లకాటి శ్రీను, పోచం విమలమ్మ, పోచం సత్యలక్ష్మి, దోర్నా స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీకి బాలయ్య సేవలు చిరస్మరణీయం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ చౌరస్తాలో రాజాపేట గురువారం మాజీ సర్పంచ్ బీజేపీ రాష్ట్ర నాయకులు బిళ్ళకుదురు బాలయ్య సంస్కరణ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, బొట్టు అబ్బయ్య, జిల్లా నాయకులు పిట్టల అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడ్, స్థానిక ఎంపీటీసీ దాచేపల్లి రాజు పాల్గొని ప్రసంగించారు. భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. బిలకుదురు బాలయ్య చేసిన సేవలను మారుమూల ప్రాంతంలో రాజాపేట మండల కేంద్రంలో మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీని విస్తరించడానికి నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడిన వ్యక్తి అని శ్యాంసుందర్ అన్నారు. వచ్చిన నాయకులు అందరూ బాలయ్య సేవలు కొనియాడారు. రెండు నిమిషాలు మౌనం పాటించి బాలయ్య ఆశయాలను నెరవేర్చాలని కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, నమిలే సర్పంచ్ మేకల మమతా రమేష్, బీజేవైఎం మండల నాయకులు శేఖర్ రెడ్డి, కోయ మధు, బీజేపీ మండల నాయకులు శీలం పాపిరెడ్డి, ఎల్లమ్మ రాంరెడ్డి, నవీన్ రెడ్డి, భగవాన్ రెడ్డి, బి.నర్సింలు, పాల చైర్మన్ గాండ్ల నర్సింగరావు, సిగుళ్ల బీరప్ప, బీజేపీ రాజాపేట పట్టణ అధ్యక్షులు వినోద్, పాల సంఘం చైర్మన్ గాండ్ల నర్సింగరావు, జెన్నె సిద్ధులు, కొన్ని విజయ్, సంగం మధు, ఎక్కడదేవి శ్రీహరి, మాధవులు, సిద్ధులు పాల్గొన్నారు.



# కోల్‌ఇండియా జెబిసిసిఐ ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయిస్తాం

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియును ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే కోల్ ఇండియా జెబిసిసిఐ ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయిస్తామని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై బ్రాంచి అధ్యక్షులు ఆసరి మహేష్ అధ్యక్షతన గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ యూనియన్‌ను గె3, క్యాడర్ స్కీం అమలు చేస్తామని, ప్రమోషన్లలో ఇంక్రిమెంట్లు ఇప్పిస్తామని, బదిలీ వర్కర్లకు ప్రమోషన్లలో జరుగుతున్న అన్యాయాన్ని అరికడుతామని, హక్కులు రక్షిస్తామని, 190/240 మస్టర్లు నిండిన వెంటనే జనరల్ మజ్దూర్‌గా ప్రమోషన్ ఇప్పిస్తామని, యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు ప్రమోషన్లు ఇప్పిస్తామని, కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.జ్యోతి, బిక్షపతి, మేదరి సారయ్య, మండే శ్రీనివాస్, ఆసరి మహేష్, ఆరెపల్లి రాజమౌళి, ఎస్‌కె.గౌస్, సిహెచ్.వేణుగోపాల్ రెడ్డి, కారం సత్తయ్య, వంగల రాములు, తిప్పారపు రాజు, విజయ్ కుమార్, జనార్ధన్, వంగల శివరాంరెడ్డి, జె.సత్యనారాయణ, బూర్గుల రాములు, శంకర్ రెడ్డి తదితరులున్నారు.

# సింగరేణి గుర్తింపు సంఘంగా గెలిపిస్తే ప్రధాన సమస్యలను పరిష్కరిస్తాం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.


ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మిక వర్గం ఉదయించే సూర్యుని గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే సంస్థలో కార్మికులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని సిఐటియు జనరల్ సెక్రటరీ మంద నర్సింహా రావు అన్నారు. యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీతి, నిజాయితీగా నిరంతరం పోరాడుతున్న సిఐటియుని ఈసారి భారీ మెజారిటీతో కార్మిక వర్గం గెలిపించాలని కోరారు. సిఐటియు గెలిస్తే ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన 29వేల కోట్ల బకాయిలు వసూలు చేయిస్తామని, కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయి స్తామని, పెర్క్స్ మీద ఇన్ కం ట్యాక్స్ రీయం బర్స్ మెంట్ ఇప్పి స్తామని, కొత్త భూగర్భ గనుల ఏర్పా టుకు కృషి చేస్తా మని, సింగరేణి ఆసుప త్రుల్లో స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకాలు, మెరుగైన



సౌకర్యాలు కల్పిస్తామని, మూత పడిన సింగరేణి స్కూల్స్‌ను , మారు పేర్ల సమస్య పరిష్కరి స్తామని, డిపెండెంట్ల వయస్సు పరిమితిని 40 సంవత్సరాలకు పెంచుతామని, మహిళా ఉద్యోగు లకు చట్టపరమైన హక్కులు కల్పిస్తామని, తదితర ప్రధాన సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ముత్యం రావు, ప్రవీణ్ కుమార్, బి.సంతోష్, ఉల్లి మొగిలి, విజయ్‌కుమార్ రెడ్డి, కొమురయ్య, వెంకటేశ్వర్లు, కుమార్,గోపాల్, ప్రభాకర్, ఎండి.పాషా, రాజేష్, వేణుగోపాల్ తదితరులున్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించండి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ఈ ప్రభుత్వమయినా పరిష్కరించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్ ఒక ప్రకటనలో కోరారు. గత 23 సంవత్సరాలుగా వెయ్యి రూపాయల గౌరవ వేతనంతో ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహించామని, తెలంగాణ మధ్యాహ్న భోజన యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో 68 రోజులు బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడి సాధించామని, అప్పటికి ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా రెండు సార్లు ప్రకటన చేసి, మూడోసారి ఎన్నికల్లో వచ్చే లోపు 2వేలు మాత్రమే అమలు పరిచిందని, పెంచిన 2వేలు కూడా 18 నెలల తరువాత అమలు పరిచిందని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతి బుధవారం మధ్యాహ్న భోజనం పరిశీలించడం మంచి పరిణామమని, మంచి భోజనం అందాలంటే అధికారులు కార్మికులకు ప్రతి నెల 5వ తేదీ లోపు మెస్ బిల్లుల వేతనం అందించాలని కోరారు. ఇప్పటి వరకు దాదాపు 9నెలల నుంచి మధ్యాహ్న భోజన మెస్ బిల్లులు కానీ, గౌరవ వేతనం కానీ అందలేదని, రామగుండం మండలాలలో పెరిగిన గౌరవ వేతనం ఇప్పటి వరకు అందలేదని, 9, 10వ తరగతులకు దాదాపు నాలుగు నెలల మధ్యాహ్న భోజన ఆకార్మికులకు మెస్ బిల్లులు ఇప్పటి వరకు ప్రభుత్వం చెల్లించలేదని, కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వమైన తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# రాజకీయ జోక్యంతోనే సింగరేణిలో ఆర్థిక దోపిడీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో బిఆర్ఎస్ పార్టీ రాజకీయ జోక్యం వల్లనే ఆర్థిక దోపిడీ జరిగి నేడు కార్మిక వర్గానికి జీతాలు ఇవ్వడానికి యాజమాన్యం ఇబ్బందులు పడుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటి యుసి కేంద్ర కార్యదర్శి కె.స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లిపోశం అన్నారు. గురువారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఎక్స్ ప్లోరేషన్, సివిల్, రీజనల్ ల్యాబ్‌లలో జరిగిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సింగరేణిలో రాజకీయ జోక్యం పెరగటం వల్ల సిఎస్ఆర్, డిఎంఎఫ్‌టి నిధులు విచ్చలవిడిగా ఇతర ప్రాంతాలకు కేటాయించి, లాభాల్లో నడిచే కంపెనీని దివాళా తీసే స్థితికి తీసుకువచ్చారని విమర్శించారు. కార్మికుల సంక్షేమం కోసం నిరంతరంపాటు పడే ఎఐటియుసిని గుర్తింపు సంఘంగా ఈ సారి జరిగే ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు. సమావేశాల్లో నాయకులు గౌతం గోవర్ధన్, కన్నం లక్ష్మీనారాయణ, బోగ సతీష్‌బాబు, ఆకునూరి శంకరయ్య, బోయిని స్వామి,మానాల శ్రీనివాస్, వొన్నాల లక్ష్మినారాయణ, జెరిపోతుల దేవయ్య, రాజిరెడ్డి, ఎం.సత్యనారాయణ, ఎన్.రామకృష్ణ రావు, ఎం.ఎ.గౌస్, పదాల కనకరాజు, బూడిద మల్లేష్, బుర్ర భాస్కర్, సిర్ర మైసయ్య, ఎర్రగొల్ల చేరాలు, సిరిసిల్ల మల్లేష్, శనిగల శ్రీనివాస్, బండారి శ్రీనివాస్, కె.శ్రీనివాస రావు, వినయ్, విక్రం, గంగారపు చంద్రయ్య, మోరే సమ్మయ్య, ఫకీర్ అహ్మద్ తదితరులున్నారు.

# నిత్యవసర సరుకులు, బ్రెడ్ల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం ఈసిఈ చదువుతున్న విద్యార్థులు అందరూ కలిసి విరాళంగా సేకరించి డబ్బులతో స్థానిక స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలో దివ్యాంగులకు సోప్స్, షాంపూలు, నిత్యవసర సరుకులు, బ్రెడ్, బిస్కెట్లు, పండ్లను గురువారం అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేష్, ఏఎమో సురేష్, రాజిరెడ్డి, ఎంబిఎ సీనియర్ అధ్యాపకుడు రామ్మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మంత్రిగా బాధ్య తలు స్వీకరించిన దుద్దిళ్ల శ్రీధర్ బాబును పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు కలిసి పూలబొకే అందజేసి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచారం, ప్రజా సంబంధాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్‌మెంట్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన దనసరి అనసూయ (సీతక్క)ను కూడా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మర్యాదపూర్వకంగా కలిసి, అభినందనలు తెలిపారు.

# రాఘవాపూర్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోకో పోటీల నిర్వహణకు సిద్ధం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



నేడు జడ్పిహెచ్ఎస్ రాఘవాపూర్ పాఠశా లలో ఉమ్మడి కరీం నగర్ జిల్లా కోకో పోటీలు నిర్వహిం చేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు స్థానిక పాఠశాల హెడ్మాస్టర్ వి.హనుమంతు తెలి పారు. ఉమ్మడి కరీం నగర్ జిల్లా పరిధి సిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల క్రీడాకారులు అండర్ 14 బాల బాలికలు నేడు జరుగబోయే క్రీడా పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీకర్, శ్రీనివాస్, లక్ష్మిప్రసన్న, మాల, శ్రీలత, సుజన్య తదితరులున్నారు.

# నల్లగొండ పార్లమెంట్ బరిలో ఉంటా

**నియోజకవర్గ అభివృద్ధి కోసమే కార్యచరణ**

**పంచాయతీ ఎన్నికలకు సిద్ధంకమ్మని క్యాడర్‌కు పిలుపు**

**భవిష్యత్ నిర్ణయం ఏదైనా కార్యకర్తల అభీష్టం మేరకే**

**పిల్లి రామరాజు యాదవ్**





**నల్లగొండ అర్బన్, డిసెంబర్ 14,ప్రభాతవార్త:** త్వరలో నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికలలో నల్లగొండ పార్లమెంట్ స్థానం నుండి బరిలో ఉంటానని ఎన్నికల బరిలో నిలిచిన నాటి నుండి నాకు వెన్నుదన్నుగా నిలిచిన కార్యకర్తలకు, ఓటర్లకు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ నియోజకవర్గ ఇంచార్జి పిల్లి రామరాజు యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం నల్లగొండ పట్టణంలోని జూలకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నల్లగొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి భవిష్యత్తు కార్యచరణపై చర్చించారు. ఈసందర్భంగా పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ నేను పోటీలో ఉంటానని ప్రచారం మొదలు పెట్టి నాటి నుండి నా ప్రత్యర్థులైన ఇద్దరు నేను లొంగిపోతున్నాననే ఒక దుష్ప్రచారాన్ని మొదలు పెట్టి ప్రజల ఆలోచనను దారి మళ్లించడానికి ఆర్థిక లాబీయింగ్‌ను బలంగా ఎదుర్కొనలేక పోయనమనే నిర్ణయానికి వచ్చినామన్నారు. ఎవరు అధైర్య పడకండి మీ కోసమే ఉంటానని భరోసానిచ్చారు. మనం చేసిన పోరాటం గొప్ప పోరాటమన్నారు. ఓడిపోయినంత మాత్రనా కుంగిపోవాల్సిన అవసరం లేదు. ప్రజలు మనకు ఇచ్చిన బాధ్యత తీసుకొని ప్రజలలోనే నిలబడద్దాం అన్నారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పని చేయించాల్సిన బాధ్యత మనపై ఉన్నదన్నారు. నల్లగొండ నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నవి వాటిని పరిష్కరించడానికి కార్యచరణను రూపొందించుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొద్దాం అన్నారు. నేను బతికున్నంత కాలం నల్లగొండ నియోజకవర్గ ప్రజలను సేవచేయడం కోసమే పనిచేస్తానని హామీ ఇస్తున్నారు. ఏ. నిర్ణయం తీసుకున్నా మీ అందరి అభిప్రాయమే శిరోధార్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమం సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మినారాయణ, నల్లగొండ జిల్లా జెఏసి చైర్మన్ పందుల సైదులు, నిరుద్యోగ జెఏసి జిల్లా చైర్మన్ పాల్వాయి రవి, మాజీ కౌన్సిలర్ అంతటి జ్యోతి సమాధానం, అల్లివేణు యాదవ్, ఎంపిటిసి సత్యవతి సుదాకర్‌రెడ్డి, కూతురు జాన్‌రెడ్డి, బుచ్చాల నాగరాజు గౌడ్, బొజ్జ పాండు, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 14 ప్రభాతవార్త :** నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ, మున్సిపల్ ఉ పాధిహామీ శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. మండల వ్యవసాయాధికారి డాక్టర్ షేక్ జావేద్‌ను రైతుబంధు జమవివరాలను, మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లును, నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని రహదారుల విస్తరణ పనులను, వివిధ అభివృద్ధి పనులను, ఉపాధిహామీ ఏపివో శేఖర్‌ను మొక్కల పెంపకంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో తహసిల్దార్ ఎన్. సైదులు, డిప్యూటి తహసిల్దార్ నలబోలు స్రవంతి, తహసిల్దార్ కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదు

**నార్మల్ డెలివరీలపై అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు**



**సూర్యాపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** వైద్య ఆరోగ్యశాఖలో పనిచేయుచున్న అందరూ సూపర్ వైజర్లు విధిగా క్షేత్రస్థాయిలో సందర్శించి విధులను భాద్యతతో నిర్వహించాలని, ఉల్లఘించిన వారిపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ తెలిపారు. సాధారణ కాన్పులపై అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య సేవలు ప్రజలకు అందేటట్లు అవగాహన కల్పించాలని అన్నారు. మెడికల్ ఆఫీసర్, ప్రోగ్రాం అధికారులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారిగా ఆదేశములు పాటించి విదులు నిర్వహించాలని అన్నారు. అలసత్వం, నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని అన్నారు. ఇకనుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కోటాచలం డిప్యూటి డిఎంహెచ్‌ఓ ఎండి నిరంజన్, ప్రోగ్రాం అధికారులు, డా. నాజ్య, కళ్యాణ్, సాహితి, ఆరోగ్య సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులపై ఐటి దాడులు



**మిర్యాలగూడ, డిసెంబర్ 14 ప్రభాతవార్త**


నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి శివారులోని అర్ఎస్వి, సాంబశివ, సూర్య, వైష్ణవి, సాయిజయలక్ష్మి రైస్‌మిల్లుల్లో గురువారం ఐటి అధికారులు దాడులు చేపట్టారు. గత నెలలో మహాతేజ, ఇతర రైస్‌మిల్లులపై, మిల్లర్ల ఇళ్లలో ఐటి అధికారులు దాడులు చేసిన విషయం విధితమే. తాజాగా గురువారం ఐటి అధికారుల బృందం తనిఖీలు చేపట్టి కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. మూడు బృందాలుగా ఏర్పడిన అదాయపన్ను అధికారులు రాత్రి వరకు సోదాలు సాగిస్తున్నారు. ప్రభుత్వానికి సిఎంఅర్(కస్టంమిల్లింగ్‌రైస్) అప్పగించే విషయంలో జరిగిన అర్థిక అక్రమాలతో పాటు సన్న వడ్ల కొనుగోలు, సేల్స్‌పై పన్నుల చెల్లింపుల్లో అవకతవకలపై ఐటి అధికారులు దాడులు చేస్తున్నట్లు సమాచారం. రైస్‌మిల్లుల్లో ఐటి అధికారుల దాడులు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# ఏకగ్రీవ నజరానా ఇప్పట్లో అందేనా?

**- మరో 50 రోజుల్లో ముగుస్తున్న పంచాయతీల గడువు**

**- రావాల్సిన నిధులు రూ.59.25 కోట్లు**

**- ఉమ్మడి జిల్లాలో 237 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం**



**గుండాల ప్రభాతవార్త:** గుండాల ఏకగ్రీవ గ్రామపంచాయతీ పాలకవర్గాలకు ఎదురుచూపులే మిగిలాయి. ప్రోత్సాహక నిధులు అభివృద్ధికి దోహదపడుతాయని భావించి గత ఎన్నికల్లో గ్రామపంచాయతీ పాలకవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటివరకు ఆ ఊసే లేకపోవడంతో నిరాశే మిగిలింది. మరో 50 రోజులు గడిస్తే పాలకవర్గాల పదవీకాలం కూడా ముగిసిపోనుంది. ఏకగ్రీవం చేసుకున్న పాలకవర్గాలు తమ హయాంలో కొంత పనులు చేసే అవకాశం కూడా కోల్పోయామని నారాజ్ అవుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ముందు ఏకగ్రీవాల కోసం ప్రభుత్వం హడావుడి చేసిన ప్రోత్సాహక నిధులు మాత్రం అందించకపోవడంపై ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. ప్రభుత్వం కనీసం నిధులు ఇస్తుందా లేదా అనే విషయమై కూడా స్పష్టత లేకుండానే ఐదేళ్లు గడిచిపోనున్నాయి. యాదాద్రి జిల్లాలో ఖాళీగా ఉన్న గ్రామ పంచాయతీల్లోని సర్పంచులు, వార్డు సభ్యులకు ఉప ఎన్నికలు కూడా నిర్వహించలేకపోయారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు రూ.10లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులు ఇస్తామనే ప్రకటించారు. ప్రస్తుతం ఆర్థిక సంఘం నిధులు, నియోజకవర్గ అభివృద్ధి నిధులతో పల్లెల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఏదో సమయంలో నిధులు విడుదలవుతాయని ఏకగ్రీవ పంచాయతీ పాలకవర్గాలు దాదాపు మూడు నెలలు తక్కువ ఐదేళ్లుగా ఎదురు చూస్తునే ఉన్నాయి. పంచాయతీల నిధులు సరిపోక నిర్వహణ వ్యయంతో సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థిక సంఘం నిధులు నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి జమ కానుండడంతో సర్పంచలకు కొంత ఊరట కలగనుంది. శాసనసభ ఎన్నికల సమయంలోనైనా ప్రోత్సాహక నిధులు విడుదల అవుతాయనే ఆశ మాత్రం ఏకగ్రీవ సర్పంచుల్లో మిగిలి ఉంది. యాదాద్రి జిల్లాలో ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలు 63 ఉన్నాయి. వీటికి ప్రోత్సాహక నిధులు రావాల్సి ఉంది. గతంలో ప్రోత్సాహం కింద ప్రభుత్వం రూ.7లక్షలు అందజేస్తే దీనిని తెలంగాణ ప్రభుత్వం రూ.10లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి అదనంగా ఎమ్మెల్యే నిధులు కూడా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే నిధుల కేటాయింపులు కొంత మేరకు ఆవాజనకంగానే ఉన్నారు. 10 లక్షల ప్రోత్సాహం కోసం ఎదురు చూడక తప్పడం లేదు. పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ గ్రామాల అభివృద్ధికి సంబంధించి వివిధ శాఖల నుంచి భారీగా నిధులను విడుదల చేయించారు. నియోజకవర్గంలో బ్రిడ్జిలు, రోడ్లు, సెంట్రల్ లైటింగ్ వంటివే కాకుండా పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కానీ గ్రామాల్లో ట్రాక్టర్ల బకాయిల చెల్లింపులతో పాటు స్థానిక అభివృద్ధి పనులకు మాత్రం సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారు. బిల్లులు రాకపోవడంతో సర్పంచులు ఆందోళనలు చేశారు. ఇప్పటికైనా నిధులు విడుదల చేస్తే రెండు నెలల్లో పనులు చేసిన వాళ్లమవుతామని సర్పంచులు భావిస్తున్నారు.

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న సీనియర్ న్యాయవాది రమేష్



**యాదగిరిగుట్ట/రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేటకు చెందిన సీనియర్ న్యాయవాది, జర్నలిస్టు అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పెంట రమేష్ సుజాత దంపతులు గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద ఆశీర్వచన మంటపంలో అర్చకులు వేద ఆశీర్వచనం చేసి ప్రసాదం అందజేశారు. వివాహ దినోత్సవం పురస్కరించుకొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. పలువురు న్యాయవాదులు, జర్నలిస్టులు, అన్ని పార్టీల నాయకులు, పెద్దలు, యువకులు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.